ప్రజాశక్తి
శనివారం 10 మే 2025 12 పేజీలు




ప్రకాశం



బాపట్ల

'అవిశ్వాసం' తప్పేం కాదు..

- అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం
- కౌన్సిలర్లు అందరూ నా కుటుంబసభ్యులతో సమానం
- జీవితంలో ఆమంచి ఎమ్మెల్యే కాలేడు..
- అవకతవకల విషయంలో నాపై సిబిసిఐడి విచారణ జరపాలి..
- చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జంజనం శ్రీనివాసరావు

ప్రజాశక్తి-చీరాల

'మున్సిపల్ కౌన్సిలర్లు అందరూ సోదర సమానులే.. వారి ఓట్లతోనే నేను చైర్మన్ అయ్యా.. నాపై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టడం తప్పేం కాదు.. ఈ విషయంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లను కలుస్తున్నా.. ఆపై అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం..' అని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి.. అవిశ్వాస తీర్మానంపై మాట్లాడారు. చేనేత రంగాన్ని బతికించుకోవాలని దఢ సంకల్పంతో 2004 లో కరణం బలరాం సారథ్యంలో రామానాయుడు సహకారంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. 2009లో బలరాం సూచనతో సీఎం చంద్రబాబు తనకు ఎమ్మెల్యే టికెట్‌ని అప్పట్లోనే కేటాయించారని, ఆ సమయంలో ప్రస్తుత చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఒంగోలు ఎంపీగా పోటీ చేశారన్నారు. టిడిపితో, ఎమ్మెల్యే కొండయ్యతో తన పరిచయం ఈనాటిది కాదని, తమది రామలక్ష్మణుల బంధమని అన్నారు. చీరాల ప్రాంతంలో ▶ 2లో

కోరిశపాడు వద్ద..

హైవే రన్‌వే సిద్ధం

- భారత్-పాక్ మధ్య యుద్ధం నేపథ్యంలో ముందస్తు చర్యలు
- కేంద్రం ఆదేశాలతో రోడ్డు రన్‌వేపై దిమ్మలు తొలగించిన పోలీసులు



సిద్ధమైన హైవే రన్‌వే

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

భారత్-పాక్ మధ్య నెలకొన్న పరిస్థితుల రీత్యా కేంద్రం అన్ని రాష్ట్రాలనూ అప్రమత్తం చేస్తోంది. అత్యవసర సమయాల్లో యుద్ధ విమానాలను దించేందుకు ఏర్పాటుచేసిన జాతీయ రహదారి రన్‌వేలను కూడా సిద్ధం చేస్తోంది. చెన్నయ్-కోల్‌కొతా జాతీయ రహదారిపై ఉమ్మడి ప్రకాశంజిల్లాలోని కోరిశపాడు, శింగరాయకొండ వద్ద రెండు రన్‌వేలను ఏర్పాటు చేశారు. గతేడాది ఇక్కడ యుద్ధ విమానాలు కూడా వచ్చి ప్రయోగాత్మకంగా పరిశీలించాయి. రన్‌వేపై విమానాలను దించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రన్‌వేపై రిహార్సల్స్ నిర్వహించారు. ఇప్పుడు నిజంగానే వాటి అవసరం వచ్చింది. కేంద్రం ఆదేశాలతో కోరిశపాడు రన్‌వేపై రోడ్డు మధ్యలో పెట్టిన దిమ్మెలను శుక్రవారం నాడు హుటాహుటిన తొలగించారు. రాకపోకలను కాసేపు నియంత్రణ చేశారు. రోడ్డులో డివైడర్ లేదు. తాత్కాలికంగా సిమెంటు దిమ్మెలను పెట్టారు. ఇప్పుడు వాటిని పొక్లెయిన్‌లతో తొలగించారు. యుద్ధవిమానాలు ఇక్కడ దిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. దీన్ని ఏర్పాటు చేసిన ఉద్దేశం నెరవేరేలా చూస్తున్నారు. దక్షిణ భారతదేశంలో ప్రకాశం జిల్లాలోనే వీటిని ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో ఇక్కడ విమానాలు దిగి ఇంధనం నింపుకొని ఎగిరేందుకు అవకాశం ఉంది. యుద్ధాల సమయాల్లోనే కాకుండా ▶ 2లో



కలెక్టర్ వెంకటమురళికి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

యంత్రాంగం సమిష్టి కృషి వల్లే అవార్డు

కలెక్టర్ వెంకటమురళి

▶ 12లో

త్వరలో అవిశ్వాసం.. రమ్యస్వాతికి అవకాశం?

టిడిపి ఆధీనంలోకి మార్కా'పుర' పీఠం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కా'పుర' పీఠం అధికార తెలుగుదేశం పార్టీ వశం కానుంది. అందుకు రంగం సిద్ధమైంది. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ పదవీచ్యుతుడు కావడం ఖాయమనే సంకేతాలు ప్రస్తుత పరిస్థితులు అందిస్తున్నాయి. మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్లపై ఇదే నెలలో అవిశ్వాసం పెట్టనున్నారు. వచ్చే సోమవారం అవిశ్వాసానికి సంబంధించిన నోటీసు కూడా అధికారులకు అందజేయనున్నట్లు తెలిసింది. అందుకు సంబంధించి మెజార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా సంతకాలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

మార్కాపురం మున్సిపాలిటీలో 35 వార్డులు ఉండగా... అందులో 30 వార్డుల్లో వైసిసి, టిడిపి ఐదు వార్డుల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తోంది. 23వ వార్డు కౌన్సిలర్ దూదేకుల ప్రసాద్ ఇటీవల మరణించారు. మున్సిపాలిటీలో 29 మంది వైసిపి కౌన్సిలర్లు ఉండగా అందులో 12 మంది అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపిలో ఐదుగురితో కలుపుకుని కౌన్సిలర్ల సంఖ్య 17కు చేరింది. అధికార పార్టీకి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎక్స్అఫిషియో సభ్యులుగా కొనసాగుతున్నందున టిడిపి బలం 18కి చేరింది.

మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల స్వపక్ష కౌన్సిలర్లతో ఆది నుంచీ సఖ్యతగా లేరనే విమర్శలు ఉన్నాయి. స్వపక్ష కౌన్సిలర్లు సైతం బాలమురళీకృష్ణపై గుర్రుగా ఉన్నారు. చైర్మన్ పదవిలో చిర్లంచెర్ల కొనసాగడంపై అత్యధిక మంది కౌన్సిలర్లలో ఇష్టం లేదు. చిర్లంచెర్లను చైర్మన్ పదవిలో




మున్సిపల్ కార్యాలయం (ఇన్‌సెట్‌లో) రమ్యస్వాతి

కూర్చొబెట్టే ముందుగా ఓ ఒప్పందం జరిగింది. వైసిపికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గకు సగం కాలం తరువాత చైర్మన్‌గా అవకాశం కల్పించాలని అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సమక్షంలో అంగీకారానికి వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గిద్దలూరు, మార్కాపురం అటు ఇటుగా మారిపోవడంతో చైర్మన్‌గా చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. తాను రాజీనామా చేయనని, డాక్టర్ కనకదుర్గకు చైర్మన్‌గా అవకాశం ఇవ్వనని తేల్చి చెప్పారు. ఒప్పందాన్ని అమలు చేయాల్సిన కుందురు నాగార్జునరెడ్డి పెద్దగా పట్టించుకోలేదు. ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు కూడా ఆ ఒప్పందం కాలంలో తాను లేను కదా అని సీరియస్‌గా తీసుకోలేకపోయారు. ఇద్దరు ముఖ్య నేతల మధ్య సఖ్యత లేని కారణంగా వైసిపి ఆధీనంలోని మార్కాపురం మున్సిపాలిటీ టిడిపి వశం అవుతోందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్లపై అవిశ్వాస్వానికి మద్దతుగా మొత్తం 24 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసినట్లు తెలిసింది. వైసిపిలో నుంచి టిడిపిలో చేరిన 12 మందితో పాటు ఐదుగురు టిడిపి కౌన్సిల్ సభ్యులు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. ఇదే అవిశ్వాసానికి వైసిపిలో కొనసాగతున్న మరో నలుగురు కౌన్సిలర్లు కూడా సంతకాలు చేయడం గమనార్హం.

అవిశ్వాసానికి నోటీసు ఇవ్వాలంటే ప్రతి ముగ్గురు కౌన్సిలర్లలో ఒకరు మద్దతుగా సంతకం చేయాలి. ప్రస్తుతం 34 మంది సభ్యులు ఉండగా 12 మంది మద్దతు ఉంటే సరిపోతోంది. ప్రస్తుతం 24 మంది సంతకాలు చేశారు. ఓటింగ్‌లో మూడో వంతు బలం కావాలి. ఆ బలం కూడా టిడిపికి లభించనుంది. వైసిపిలో ఉన్న పలువురు టిడిపి పెట్టే అవిశ్వాసానికి మద్దతు తెలపడం ఇక్కడ కొసమెరుపు..! మున్సిపల్ చైర్మన్‌గా వక్కలగడ్డ రమ్యస్వాతికి అవకాశం దక్కనుంది.

రమ్యస్వాతి 26వ వార్డు నుంచి టిడిపి కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగిపోతే వక్కలగడ్డ కుటుంబానికి మున్సిపల్ చైర్మన్ పదవి మరోసారి వరించినట్లే మరి!!

హైవే రన్‌వే సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

విపత్తులు జరిగినప్పుడూ ఇక్కడ సహాయక చర్యలు చేపట్టేందుకు యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు దిగడానికి వీలుంది. ఈ లక్ష్యంతోనే వీటిని ఏర్పాటుచేశారు. సమీపంలో ఉండే మిలటరీ క్యాంపుల నుంచి వీటిని వినియోగించుకోనున్నారు. శుక్రవారం నుంచి ఇక్కడ రన్‌వేలు ఏ క్షణమైనా విమానాలు దిగేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

'అవిశ్వాసం' తప్పేం కాదు.!

(మొదటిపేజీ తరువాయి)

తన సొంత స్థలంలో అప్పట్లోనే పార్టీ కార్యాలయాన్ని నిర్మించి.. పార్టీ కోసం పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో ఆమంచి కష్ణమోహన్ తనను పార్టీలోకి ఆహ్వానించి.. చైర్మన్ చేస్తానన్న హామీతో ఐదో వార్డు కౌన్సిలర్‌గా నిలబెట్టి గెలిచాక తన వైఖరి మార్చుకున్నాడన్నారు. చేనేతలకు సంబంధించి డైయింగ్ లు మూయించి, పరిశ్రమల విద్యుత్ ఫ్యూజులను తీయించి వారి అభివద్ధిని పూర్తిగా అడ్డుకున్నాడన్నారు. 2018లో సీఎం చంద్రబాబు చీరాల వచ్చినప్పుడు చేనేతల అభివద్ధికి హ్యాండ్లూమ్ నిర్మాణానికి రూ.మూడు కోట్లు అడిగితే ఏడు కోట్లు ఇచ్చారని, హ్యాండ్లూ అధికారులతో పనులు పూర్తి చేయించమంటే అప్పుడు కూడా ఆమంచి కష్ణమోహన్ చేయించకుండా దానిని అడ్డుకున్నారన్నారు. చేనేతలను ఎంతగా అన్యాయం చేశాడో తన వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. చేనేతల అభివృద్ధిని అడ్డుకున్నందుకే ఆమంచిని ఓడించి ఇంటికి పరిమితం చేశామని చెప్పారు. ఇక జీవితంలో ఎప్పుడూ అమంచి ఎమ్మెల్యే కాలేడని, ఆ బాధ్యత చేనేతల పక్షాన తాను తీసుకుంటానన్నారు. ఈ నేపథ్యంలో తన వద్ద రూపాయి ఆశించకుండా ఎమ్మెల్యే కరణం బలరామకష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్చార్జి వెంకటేష్ బాబు 2019లో చేనేతలను గౌరవించేలా తనను మున్సిపల్ చైర్మన్‌గా చేసి చేనేతల పట్ల వారికి ఉన్న అభిమానాన్ని చాటారన్నారు. ప్రస్తుతం ఆమంచి కష్ణమోహన్ చేనేతల పైన కక్షతోనే తన వద్ద ఉన్న ఐదుగురు కౌన్సిలర్లతో అవిశ్వాసంపై సంతకాలు పెట్టించి రాజకీయాలు చేస్తున్నాడన్నారు. పదవి తనకు ముఖ్యం కాదని, ప్రజాసేవే ముఖ్యమని అన్నారు. ఇక తాను పార్టీ మారే విషయానికి వస్తే సీఎం చంద్రబాబు, లోకేష్ తాను పార్టీలోకి గతంలోనే ఆహ్వానించారని, అంతేకాకుండా ఎమ్మెల్యే కౌన్సిలర్లందరి సమక్షంలో అభివద్ధి కార్యక్రమాల్లో తాను పార్టీలోకి రావాలని కోరారని, పార్టీలో ముఖ్య నేతలు అందరూ తనని ఆహ్వానించారని, అయితే సందర్భం వచ్చినప్పుడు వస్తానని అప్పట్లో చెప్పానన్నారు. ఇప్పుడు కూడా వారి ఆహ్వానం మేరకే పార్టీలోకి వచ్చానని స్పష్టం చేశారు. తమతో ఉన్న కౌన్సిలర్లు టిడిపిలోకి వెళ్లినప్పటికీ వారందరూ సొంత కుటుంబసభ్యులుగా భావిస్తున్నానని వారి ఓట్లతోనే చైర్మన్ అయ్యానన్నారు. ఈ నేపథ్యంలో అవిశ్వాసం విషయంలో అధిష్టానం తీసుకునే నిర్ణయానికి పూర్తిగా కట్టుబడి ఉంటానని, అందులో ఎలాంటి సందేహం లేదని చెప్పారు. అయితే తనపై అవిశ్వాసం పెట్టిన కారణాలలో తాను మున్సిపల్ అభివద్ధికి ఖర్చు పెట్టే నిధులలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, అది అవాస్తవం అని పేర్కొన్నారు. దీనిపై సిబి సిఐడి, ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్, ఏసీబీ, ఇతర అధికారులను తనపై న్యాయ విచారణ జరపాలని కోరతానన్నారు.

నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొమరోలు: కోమరోలు పట్టణంలోని యర్రనాగుల ఓబులేసు, శివకుమారి గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరయి నూతన వధూవరులు వైష్ణవి, గురుప్రసాద్‌లను గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొమరోలు జడ్పిటిసి సారె వెంకటనాయుడు, కొమరోలు సీనియర్ నాయకుడు నాదెళ్ల వెంగయ్య చౌదరి, అల్లీనగరం ఎంపిటిసి జాజం వెంకటరమణ, అల్లీనగరం వైసిపి నాయకులు, బంగారు విశ్వరూపం, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శిక్షణా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

వేసవి శిబిరాలు.. సృజనాత్మకతకు బాటలు

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

బాల బాలికలలో వున్న సృజనాత్మకను వెలికి తీసి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు వేసవి శిబిరాలు దోహదపడతాయని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. ప్రకాశం బాలోత్సవం ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), జెవివి సంతనూతలపాడు మండల కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్లో ఉచిత వేసవి శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ వేసవి సెలవుల్లో బాల బాలికలు స్మార్ట్ ఫోన్లు, టీవీలకు బానిసలు కాకుండా వారి చదువుల్లో ఉన్నత స్థితిలో రాణించేందుకు బాలల శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువుతోపాటు ఆటలు పాటలు, అనేక రకాల కళలు, సాంస్కతిక అంశాలకు చెందిన లక్షణాలు విద్యార్థుల్లో ఉంటాయని అని అన్నారు. వాటిని వెలికితీసి ప్రోత్సహించి ముందుకు నడిపేందుకు ఇటువంటి శిక్షణా శిబిరాలు తోడ్పడతాయని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు విద్యార్థులలో భవిష్యత్‌లో వారు వివిధ రంగాల్లో రాణించేందుకు వీలుగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరం నిర్వాహకురాలు ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత వేసవి శిబిరం 10 రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎండలకు తిరగకుండా ప్రశాంతంగా ఇటువంటి కార్యక్రమాలు నేర్చుకోవటం కోసం పంపాలని కోరారు. ప్రధానంగా పిల్లలకు ఇక్కడ ఫన్ని మ్యాథ్స్, పేపర్ క్రాఫ్ట్, క్యారమ్, డ్రాయింగ్, నీతి కథలు, దేశభక్తి గీతాలు నేర్పుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు కె కోటేశ్వరరావు మాట్లాడుతూ విధ్యార్థులు చిన్న వయసు నుంచే మంచి ఆలోచనలు కలిగివుండాలని, చదువులతోపాటు సమాజంలో జరుగుతున్న మార్పులను కూడా అవగాహన చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి కే పెద్దబ్బాయి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, టైలరింగ్ టీచర్ అనూరాధ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గిద్దలూరు

యడవల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు, పొదిలికొండపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు గిద్దలూరు ఏడిఈ బివై శేషగిరిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమ్మతు పనులు చేయనుండడంతో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మద్యం దుకాణం వద్దని ఆందోళన

- సరుకు దించకుండా అడ్డుకున్న మహిళలు

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిధిలోని గార్లపేట రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటును ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు శుక్రవారం అడ్డుకున్నారు. మద్యం షాపు వద్దు.. మంచినీళ్లు కావాలంటూ నినాదాలు చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు.. దుకాణంలో సరుకు దించకుండా అడ్డుకున్నారు. షాపు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. మద్యం షాపు ఏర్పాటు చేయడానికి వీలు లేదని ఏర్పాటు చేస్తే మద్యం సీసాలను పగలగొడతామని హెచ్చరించారు. హాస్పిటల్, సచివాలయం, పాఠశాలలు, వసతి గహాలు, ఆలయాలు, పేదలు నివసించే ప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను తెలుసుకున్న ఎక్సైజ్ సిఐ విజయభాస్కర్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడారు. పేదలు నివాసం ఉంటే చోట మద్యం షాపు ఏర్పాటు చేస్తే తమ కుటుంబాలు చిన్నాభిన్న మైపోతాయని, గొడవలు పెరుగుతాయని, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అలాంటపుడు ఇక్కడ మద్యం షాపును ఎలా ఏర్పాటు చేయాలనుకున్నారని ఎక్సైజ్ సిఐ విజయభాస్కర్‌ను ప్రశ్నించారు. ఇక్కడ బ్రాందీ షాపు ఏర్పాటు చేయవద్దని



దుకాణం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు

కోరారు. గతంలోనూ ఓ సారి ఇక్కడ మద్యం ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారని, అప్పుడు అడ్డుకొని సమస్యను ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మీప్రాంతంలో మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సిఐకి తెలిపారు. ఇక్కడ మద్యం షాపు ఏర్పాటు చేయడానికి ఎవరైనా వస్తే వారిని అరెస్ట్ చేపిస్తానని ఎమ్మెల్యే చెప్పారని, ఇప్పుడు షాపు ఏర్పాటుకు సహకరించేలా పోలీసులను పంపించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇక్కడ షాపు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను జిల్లా ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఎక్సైజ్ సిఐ విజయభాస్కర్ హామీ ఇచ్చారు. సిఐ ఆదేశాల మేరకు మద్యం షాపు ఏర్పాటుకు తీసుకువచ్చిన మద్యం లోడు వాహనంతో నిర్వాహకులు వెనక్కి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు వేము వెంకటమ్మ, సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు మాట్లాడుతూ



ఆందోళన కారులతో మాట్లాడుతున్న ఎక్సైజ్ సిఐ

మద్యం షాపు వద్దని ప్రజలు చెబుతున్న బలవంతంగా ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేయడం ఎవరి ప్రయోజనం కోసమని వారు విమర్శించారు. ఇక్కడ మద్యం షాపు ఏర్పాటు ఆలోచనను ఉపసంహరించుకోవాలన్నారు. లేకపోతే స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించాల్సిన పాలకులు, అధికారులు వాటిని మరిచి మద్యం షాపు ఏర్పాటుకు ఆసక్తి చూపటం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వెంకట సత్యవతి, పి.గంగాభవాని, ఎన్.ఆది లక్ష్మమ్మ, ఎన్.నాగేశ్వరి, బి.రమణయ్య, వి.ఆంజనేయులు, నూనె గురవయ్య, రామచంద్రయ్య, ఎం.మాలకొండయ్య, ఎస్. శ్రీను, లక్ష్మమ్మ ,తిరుపతమ్మ, యు.పిచ్చయ్య ,మహాలక్ష్యమ్మ, పి. నరేంద్ర, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అధికార లాంఛనాలతో 'పవన్‌కళ్యాణ్' అంత్యక్రియలు

ప్రజాశక్తి- పిసిపల్లి

తెలంగాణ- చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దులోని కర్రి గుట్టల ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేతలో భాగంగా విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు చనిపోయిన నూకతోటి పవన్(22) కళ్యాణ్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాతో నిర్వహించారు. వారి స్వగ్రామం కొత్త ముద్దపాడులో శుక్రవారం ఈ కార్యక్రమంలో నిర్వహించారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ గ్రేహౌండ్స్ కమాండోలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. అంతిమయాత్ర లో కనిగిరి డిఎస్‌పి సాయి ఈశ్వర్ యశ్వంత్ , కనిగిరి సిఐ ఖాజావలి పామూరు సిఐ భీమా నాయక్ , కొండేపి సిఐ సోమశేఖర్ , పిసిపల్లి ఎస్ఐ జి. కోటయ్య, కనిగిరి సబ్ డివిజన్ పరిధిలో ఎస్ఐలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తెలంగాణ గ్రేహౌండ్ ఎస్‌పి, డిఎస్‌పి వారి సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ ప్రాణత్యాగం దేశానికి గర్వకారణం : డాక్టర్ ఉగ్ర

కర్రెగుట్ట ప్రమాదంలో చనిపోయిన నూకతోటి పవన్ కళ్యాణ్ త్యాగం దేశానికే గర్వకారణమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి


ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. పవన్ కళ్యాణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఎల్లవేళలా ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయనిభరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షులు వేమురి రామయ్య, టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.



అంత్యక్రియల్లో పాల్గొన్న పోలీసు అధికారులు

దద్దాల నారాయణ నివాళి

పవన్ కళ్యాణ్ మృతదేహాన్ని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి పూలమాలయసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో వైసిపి నాయకులు కోండ్రు నరసింహారావు ,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శీలం సుదర్శన్ ఉన్నారు.



వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి- పామూరు

మండల పరిధిలోని కంబాల దిన్నెగ్రామంలో చినుమూరి నరేష్ వివాహ వేడుకల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నూతన వరుడు నరేష్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎల్ఎన్ పురం ఎంపిటిసి బొల్లా నరసింహరావు, మోపాడు ప్రాజెక్టు నీటి సంఘం చైర్మన్ చుంచు కొండయ్య, టిడిపి నాయకులు మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, వెంకటేశ్వర్లు, ఏలూరి నరసింహరావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం

ప్రజాశక్తి- కనిగిరి

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతర పోరాటం చేస్తున్నట్లు ఆ పార్టీ కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు తెలిపారు. ఇంటింటికీ సిపిఎం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ ఈనెల 10, 11వ తేదీల్లో కనిగిరి పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ఉద్యమాలకు ప్రజలు ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు. కుళాయిల ద్వారా ఇంటింటికీ సాగర్ జలాలు అందించాలని, నాగుల చెరువు, పెద్ద చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్చాలని, వార్డులలో మౌలిక వసతులు కల్పించాలని, జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించడంతోపాటు టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, వెలిగొండ ప్రాజెక్టుకు



కరపత్రాలు అవిష్కరిస్తున్న కేశవరావు

రెండువేల కోట్లు కేటాయించి పూర్తి చేయాలని, చిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఎం పోరాటం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటింటికీ సిపిఎం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటమ్మ, శాంతకుమారి, పి.నరేంద్ర, ఎం. మల్యాద్రి, పి.రమణమ్మ ,ఎస్‌కె. వలి, ఐ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి



వెంకటరామిరెడ్డి(ఫైల్)

టిప్పర్ స్కూటీని ఢీకొన్న ఘటనలో ఎక్సైజ్‌కానిస్టేబుల్ మృతి చెందాడు. ఈ ఘటన సంతనూతలపాడు చెరువు టర్నింగ్ వద్ద చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో చీమకుర్తి ఎక్సైజ్‌పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న పోతిరెడ్డి వెంకటరామిరెడ్డి (51) మతి చెందాడు. అందిన వివరాల ప్రకారం... మృతుడు వెంకట్రామిరెడ్డి నైట్ డ్యూటీ విధులు ముగించుకుని శుక్రవారం ఉదయం 9 గంటలకు తాను నివాసం ఉంటున్న పేర్నమిట్టకు స్కూటీపై వస్తున్నాడు. సంతనూతలపాడు చెరువు టర్నింగ్‌లో స్పీడ్ బ్రేకర్ వద్దకు వచ్చేసరికి వెనకనుంచి వస్తున్న టిప్పర్ ఢీకొంది. దీంతో వెంకటరామిరెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఎక్సైజ్ సూపరిండెంట్ ఖాజామోహీద్దీన్, సిఐ సుకన్య వెంకట్రామిరెడ్డిమృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌షాక్‌తో గేదెలు మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

విద్యుత్ షాక్‌తో మూడు గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన మండల పరిధిలోని కోల భీమునిపాడు గ్రామ సమీపంలో శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ గొట్టిపడియ గ్యాప్ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కోలభీమునిపాడు గ్రామా నికి చెందిన పశుపోషకులకు శుక్రవారం మేత కోసం తమ గేదెలను సమీపంలోని పొలాలకు తోలు కెళ్లారు. గేదెలు మేత మేస్తున్న సమయంలో ఇటీవల కురిసిన వర్షం, ఈదురుగాలుల కారణంగా తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లు తగలడంతో షాక్ గురై మూడు గేదెలు మృతిచెందాయి. మతి చెందిన గేదెల విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని బాధిత పశుపోషకులు తెలిపారు. ప్రభుత్వం తామను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి -పామూరు

జాతీయ రహదారిపై సిఐ భీమా నాయక్ శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలను అతివేగంగా నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. వాహనాల్లో మత్తు పదార్థాలు తరలించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వామనాలను సీజ్ చేస్తామని తెలిపారు.వాహన చోదకులు తప్పనిసరిగా రహదారి భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు ఎస్ఐ కిషోర్ బాబు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫేషియల్ నమోదు చేయాలి

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

ఎస్‌హెచ్‌జి గ్రూపులు, జియో ఫెన్సింగ్ సంఘ సభ్యుల ఫేషియల్ నమోదు ప్రక్రియను ఈనెల 30 నాటికి పూర్తి చేయాలని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ ఆదేశించారు. స్థానిక టిటిడిసి ట్రైనింగ్ సెంటర్ లో ప్రకాశం జిల్లాలోని 38 మండలాలలోని సిబ్బందికి శిక్షణ మరియు రివ్యూ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఇక నుంచి సమావేసాలు, హాజరు జియో ఫెన్సింగ్ మరియు ఫేషియల్ రిజస్ట్రేషన్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యుల సమాచారం, సంఘ నిల్వాలు మరియు అప్పులు వివరాలు నమోదు కూడా చేసి ఆ వివరాలు సర్వర్‌కు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో డిపిఎంలు ఐబిజనరసింహారావు ,బిఎల్.సునీత, కపారావు , కృష్ణకుమారి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కాట్రగడ్డ రమణయ్య

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి : చీమకుర్తిలోని నెహ్రూ నగర్‌లోని బీసీ హాస్టల్, మసీదు సెంటర్‌లో శుక్రవారం చలివేంద్రాలు ప్రారంభించారు. బీసీ హాస్టల్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నియోజకవర్గ రైతు సంఘం ఉపాధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్య, మసీదు సెంటర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టిడిపి బాపట్ల నియోజకవర్గ పాధ్యక్షుడు మన్నం ప్రసాదు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందిమళ్ల గంగాధర్ రావు, టిడిపి సీనియర్ నాయకుడు గొల్లపూడి కోటేశ్వరరావు, టిడిపి పట్టణ కార్యదర్శి శేషయ్య, మున్సిపల్ కమిషనర్ వై.రామకష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని దాదానాయుడు పాలెం, చౌటపాలెం, దాసిరెడ్డిపాలెం, కొండపి, పోలిరెడ్డిపాలెం, రామాయపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,123 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 949 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 174 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280, కనిష్ట రూ.210 సరాసరి ధర రూ 253.04 పైసలు పలికినట్లు ఇన్‌ఛార్జి వేలం నిర్వహణ అధికారి శివకుమార్ తెలిపారు. పొగాకు వేలంలో 18 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

టంగుటూరు : టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి ఎం. నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 679 బేళ్లను శుక్రవారం అమ్మకానికి తెచ్చారు. అందులో 592 బేళ్ళ అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 87 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. రూ.280, అత్యల్ప ధర రూ. 205, సరాసరి ధర రూ.259-96 పైసలు పలికినట్లు వేలం కేంద్రం ఇన్‌ఛార్జి ఉపేంద్ర పాల్గొన్నారు. పొగాకు వేలంలో 13 కంపెనీ ప్రతినిధులు పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు అంకమ్మతల్లి తిరునాళ్ల

ప్రజాశక్తి - పొన్నలూరు : మండల పరిధిలోని భోగనంపాడులో అంకమ్మ తల్లి వార్షిక తిరునాళ్ల శనివారం నిర్వహిస్తున్నట్లు తెలుగు యువత నాయకుడు ముళ్లమూరి నితీష్ చౌదరి తెలిపారు. తెలుగుయువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అంకమ్మతల్లి వార్షిక తిరునాళ్లల్లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి : దర్శి పట్టణానికి చెందిన యాతం రమణారెడ్డి, ఆదిలక్ష్మి దంపతుల 33వ పెళ్లిరోజు సందర్భంగా స్థానిక కురిచేడు రోడ్డులోని శ్రీషిరిడి సాయిబాబా వద్ధాశ్రమంలో వద్ధులకు శుక్రవారం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేఖ, జంగా సుబ్బారెడ్డి, మునగాల వెంకటనారాయణ, చిన్నపరెడ్డి, హరీష్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు వినతి

ప్రజాశక్తి -మద్దిపాడు : గత నెలరోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండల పరిధిలోని ఇనమనమేల్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కోరారు. ఒంగోలులో ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్‌ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నెలరోజులుగా నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గుండ్లకమ్మ నదిలో లేకపోవడం వల్ల జామ తోటలు కూడా ఎండిపోతున్నాయన్నారు. గుండ్లకమ్మ డ్యామ్ నుంచి రెండు గేట్లు ద్వారా నీటిని విడుదల చేస్తే తమకు నీటి కష్టాలు తీరుతాయని తెలిపారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ నీటి సమస్యను పరిష్కరించేందుకు కషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో టిడిపి గ్రామ అధ్యక్షులు సైనాల భావనారాయణ, ఊదరగుడి ఆదినారాయణ, దొప్ప సుబ్బారావు, దొప్ప శేషయ్య, బొజ్జా మంగమ్మ, భీమవరపు శ్రీనివాసరావు, ఆరుద్ర అనీల్ తదితరులు ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో టకారిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమంలో కిశోర బాలికలకు పునరుత్పత్తి ఆరోగ్యం- బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ కిశోర బాలికలకు పునరుత్పత్తి, ఆరోగ్యంపై అవగాహన చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫెసిలెటర్ ఎఎన్ఎం లక్ష్మి, ఎన్ఐఆర్‌డి సర్టిఫైడ్ మాస్టర్ రిసోర్స్ పర్సన్, బంగారు బాల్యం కమిటీ సభ్యులు, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అంగన్‌వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

కొండపి : కిశోర బాలికలు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విక్టోరియారాణి తెలిపారు. కిశోర బాలికా వికాసం సమ్మర్ క్యాంపులో భాగంగా మండల పరిధిలోని అన్ని



మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్ వైజర్ మల్లేశ్వరి

అంగన్‌వాడీ కేంద్రాలలో కిశోర బాలికలకు బాల్యావివాహాల నిర్మూలనపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్టోరియారాణి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే కష్ట, నష్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

శింగరాయకొండ : శింగరాయకొండలోని ఈద్గామిట్ట షాదీ ఖానాలో కిశోర బాలికా వికాసంపై శుక్రవారం అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ రిజ్వానా మాట్లాడుతూ కిశోర బాలికలు ఆరోగ్యం,విద్య, వైద్యం తదితర అంశాల గురించి వివరించారు. సాంత్వన సేవా సమితి డైరెక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మికలు, బాలల అక్రమ రవాణా, వెట్టిచారికీ నివారణ చర్యలు గురించి వివరించారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిమటా సుధాకర్, సూపర్‌వైజర్ మసూద్‌ఆలీ, సెక్రటరీ సుశీల, చంద్రశేఖర్, సూపర్‌వైజర్ సైదాబీ, రేణుమల రాజశేఖర్, ఎం.రాజారావు, మహిళా పోలీస్ సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

కారుమంచి కాలువ గట్టుపై సాయిల్ టెస్టు

ప్రజాశక్తి -చీమకుర్తి

తెగిపోయిన కారుమంచి కాలువ పునర్నిర్మాణంలో భాగంగా శుక్రవారం సాయిల్ టెస్ట్ నిర్వహించారు. స్థానిక మధుకాన్ గ్రానైట్ క్వారీ అంచునే ఉన్న కారుమంచి కాలువ కట్ట ప్రాంతంలో సాగర్ జెఇ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మట్టి నమూనాలు సేకరించారు. సేకరించిన మట్టికి పరీక్షలు నిర్వహించి అనుమతుల కోసం అధికారులు సిద్ధమవుతున్నారు. నల్లూరి ఫౌండేషన్ అధినేత, ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకట శేషయ్య కారుమంచి కాలువ పునర్ నిర్మాణానికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్‌తో కలిసి కషి చేస్తున్న సంగతి తెలిసిందే. నల్లూరి వెంకట శేషయ్య ఇటీవల రాష్ట్ర మంత్రి మరియు జిల్లా కలెక్టర్‌ను కలిసి కాలువ నిర్మాణానికి డిఎంఎఫ్



సాయిల్ టెస్ట్‌కు డ్రిల్లింగ్ చేస్తున్న అధికారులు

నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అధికారులు సాయిల్ టెస్టుకు పూనుకున్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాలడగు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణా కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాలను ప్రత్యేక బృందాలు తనిఖీ చేయనున్నట్లు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజూ ఆయా శిక్షణా కేంద్రాలను పరిశీలించి శిక్షణ కేంద్రంలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు ఉన్నాయా లేదా అని పరిశీలించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా శిక్షణా కేంద్రాలకు ఏజెన్సీ వారు పంపిణీ చేసిన కుట్టు మిషన్లు కండిషన్ లో ఉన్నాయా లేవా, ఏ కంపెనీ మిషన్లు పంపిణీ చేశారు. శిక్షణకు అవసరమైన మెటీరియల్ అందిస్తున్నారా లేదా, పూర్తి స్థాయి శిక్షణ అందుతుందా ?లేదా అనే విషయాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే లబ్ధిదారులు, శిక్షకులు ఉదయం వచ్చినపుడు, తిరిగి వెళ్ళేటప్పుడు ఎఫ్ఆర్ఎస్ పద్ధతిలో హాజరు నమోదు, అందుకు సంబంధించిన రిజిస్టర్ ఉందా లేదా టైలరింగ్ మెటీరియల్ రిజిస్టర్ మెయింటైన్ చేస్తున్నారా లేదా అనే విషయాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. శనివారం నుంచి రెండు జిల్లాలలో నియోజకవర్గాలకు కేటాయించిన బృందాలు ఈ తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం నియోజక వర్గాలకు వై. చుట్టిబాబు, కొండపి, సంతనూతలపాడుకు జి.స్వరూపరాణి, బాపట్ల, చీరాల నియోజకవర్గాలకు ప్రభావతి, దర్శి, పర్చూరు, వేమూరు నియోజకవర్గాలకు కె. సాయి, ఒంగోలు, అద్దంకి నియోజకవర్గాలకు నాగలక్ష్మి, కనిగిరి, రేపల్లె నియోజకవర్గాలకు సుల్తాన్ బాషాను పరిశీలకులుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలి

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని విశ్రాంత డిప్యూటీ తహశీల్దారు షేక్ ఇస్మాయిల్ తెలిపారు. ఒంగోలు ఎల్‌బిజి భవన్‌లో నిర్వహిస్తున్న చిల్డ్రన్ సమ్మర్ క్యాంపులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్య, తదితర విషయాల్లో విద్యార్థులకు తలెత్తిన సందేహాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల్లో సందేహాలు వచ్చినపుడు ప్రశ్నించడం వల్ల పరిణితి చెందుతారన్నారు. అనుమానాలు కలిగినపుడు, భయం విడిచి ప్రశ్నించే తత్వం పెంపొందించుకోవాలన్నారు. ఈ



మాట్లాడుతున్న విశ్రాంత తహశీల్దారు ఇస్మాయిల్

సందర్భంగా పిల్లలకు పలు ఆట,పాటలు నేర్పించారు. ప్రకాశం బాలోత్సవం కార్యదర్శి సుబ్రమణ్యం విద్యార్థులచే సైన్స్ ప్రయోగాలు చేయించారు. సీతల పానీయాలు(కూల్ డ్రింక్స్)తాగడం వలన ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను వివరించారు. వాటి స్థానంలో ఇళ్లల్లో లభ్యమయ్యే పానీయాల వల్ల కలిగే ప్రయోజనాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ రామన్, ఇంద్ర జ్యోతి, వీరాస్వామి, వినోద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని మడనూరు గ్రామంలో 33/11 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ చంద్రకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మడనూరు సబ్‌స్టేషన్ పరిధిలోని ఈతముక్కల, రాజుపాలెం, వజ్జి ఒడ్డిపాలెం, గమల్లపాలెం గృహాలు, ఆక్వా చెరువులు, అగ్రికల్చర్ సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ సిబ్బందితో సహకరించాలని ఆయన కోరారు.

ఆలయ నిర్మాణానికి రూ.4 లక్షల విరాళం

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్.పురం మండలం రేగులచెలక పంచాయతీలోని గణేశునిపల్లి గ్రామంలో శ్రీ ఇష్ట కామాక్షి సమేత విశ్వేశ్వరస్వామి దేవస్థానాన్ని నిర్మిస్తున్నారు. ఈ దేవస్థానం నిర్మాణానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబూరావు రూ.4 లక్షల విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని బాబూరావు సోదరుడు కదిరి పార్ధసారథి దేవస్థానం కమిటీ సభ్యులు కుక్కా తిరుపతయ్య, సాదు వెంకటేశ్వర్లు, రామస్వామికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, మాజీ ఎంపిటిసిలు



విరాళం అందజేస్తున్న కదిరి బాబూరావు

మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, తికణం బాబూరావు, పులి శేఖర్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, వెంకట నారాయణరెడ్డి, పట్నం తిరుపతయ్య, నున్నా నారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దాతలకు సన్మానం

ప్రజాశక్తి మద్దిపాడు : మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రోత్ సెంటర్‌లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ధ్వజ, యంత్ర, శిఖర ప్రతిష్ట మహోత్సవం విజయవంతం కావడం పట్లఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎన్‌వి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి కొండా సర్వేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గుడి ప్రాంగణం వద్ద దాతలు, వాలంటీర్లను శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి నిర్మాణానికి రూ. 1.5 కోట్లు ఖర్చుయిందన్నారు. ప్రతి ఉగాది రోజును సూర్య కిరణాలు విగ్నేశ్వరుడి నుదురు భాగాన్ని సందర్శిస్తాయని తెలిపారు. అనంతరం దాతలు, వాలంటీర్లను శాలువాలు, మెమోటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పెనుబోతు అజిత్, కార్యనిర్వాహక సభ్యులు కాసారం సురేష్, బోయల్ల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొమ్మి కృష్ణ, జాగర్లమూడి రామారావు, నున్నూరి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
శనివారం 10 మే 2025

విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్‌టిసికే అప్పగించాలి

- 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి
- ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్‌టిసికే అప్పగించాలని ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అయ్యపరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యపరెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి యాజమాన్యం విద్యుత్ బస్సులు కొనుగోలుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. కొన్ని చోట్ల అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వీటి నిర్వహణ కొన్నిచోట్ల ప్రైవేట్ వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వమే విద్యుత్ బస్‌లు కొనుగోలు చేసి ప్రైవేటు వారికి అప్పగించాలని ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఈ విధానాన్ని స్టాఫ్ అండ్ వర్క్స్ ఫెడరేషన్ ఖండిస్తున్నట్లు తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆర్‌టిసి కార్మికులు పాల్గొనాలని ఆయన కోరారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వేగవంతం చేస్తున్నదన్నారు. లేబర్ కోడ్స్ అమలు కోసం కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నాలను తిప్పి కొట్టడం కోసం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 20న సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. సమ్మెలో ఆర్‌టిసి ఉద్యోగులు, కార్మికులు,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొనాలని కోరారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీ కార్యదర్శి దాసరి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రకాశం రీజియన్‌లోని అన్ని డిపోల్లో సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.శ్రీనివాసరావు, ఒంగోలు డిపో అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, హరిబాబు, కనిగిరి డిపో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు,పీరావళి,ఆఫీస్ బేరర్స్ అల్లడి సుబ్బారావు, డికె.రావు, రాష్ట్ర కార్యదర్శి జివి.సుజాత, ఎపిఆర్‌పిఎ నాయకుడు బివి. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అయ్యపరెడ్డి



మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

పారిశ్రామిక అభివృద్ధే ధ్యేయం : లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

పారిశ్రామిక అభివద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి మండలం చందలూరు గ్రామంలో ఎమ్మెస్‌ఎంఇ పార్క్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెల కాలంలో రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పారిశ్రామిక అభివద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దర్శి నియోజకవర్గం చందలూరు గ్రామంలో పరిశ్రమల అభివద్ధికి ఎంఎస్‌ఎంఇ పార్కు ఏర్పాటు చేసి మంచి పరిణామని తెలిపారు. ఈ ప్రాంతంలోని ఒత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంగా ఈ పార్కు ఉపయోగ పడుతుందన్నారు. ఈ ర్యక్రమానికి ఏపీ ఐఐసి జోనల్ మేనేజర్ మదన్మోహన్, టిడిపి యువ నాయకుడు డాక్టర్ కడియాల లలితసాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎపిఐఐసి అధికారులు, తహశీల్దారు శవణ్ కుమార్, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, డి.స్వర్ణలత, సత్యనారాయణ, మేనేజర్ నాగూర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రకృతి వ్యవసాయం రైతులకు ప్రయోజనమని, రైతులు ఆరోగ్యకరమని ప్రకృతి వ్యవసాయ మండల యూనిట్ ఇన్‌ఛార్జి పి. పెద్దిరాజు తెలిపారు. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జరుగుమల్లి మండల పరిధిలోని పంగులూరివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సాగు, లాభాల గురించి సిబ్బంది శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ప్రకతి వ్యవసాయం సాగు చేసే భూమి ఆర్యోగంగా ఉంటుందన్నారు. ప్రకతి వ్యవసాయం ద్వారా పండించిన ఆకుకూరలు, కాయకూరలు, ఆహార ధాన్యాలు తీసుకోవడం వల్ల వ్యాధులు సోకవని తెలిపారు. మహిళా సంఘాల్లోని మహిళలు తమ ఇంటి వద్ద ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందులో పండించిన కూరగాయలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి రైతు భూమిలో ప్రధాన పంటకు ముందుగా నవధాన్యాలు సాగు చేయడం వల్ల భూమిలో పోషక పదార్థాలు , కర్బన శాతం పెరిగి ప్రధాన పంటల్లో అధిక దిగుబడులు వాస్తయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీను, ప్రకతి వ్యవసాయ సిబ్బంది శ్రీలక్ష్మి, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, అమూల్య, అనుపమ, మధు, రైతులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు లేని పిల్లలకు అండగా ఉంటా

మూలగాని ఉదయ్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు అండగా ఉంటానని ఆల్ ఇండియా సివిల్స్ 350 ర్యాంకర్, శింగరాయకొండ మండలం ఊళ్ల పాలెం గ్రామ వాసి ములగాని ఉదయ్ కష్ణారెడ్డి తెలిపారు. తొలిసారిగా ఊళ్ల పాలెం వచ్చిన సందర్భంగా ఆయన ప్రజాశక్తితో ముచ్చటించారు. తాను 14 సంవత్సరాలుగా కష్టపడితే ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు లేకపోయినా తమ నాయనమ్మ రెక్కల కష్టంతో ఈ స్థాయికి వచ్చినట్లు తెలిపారు. తల్లిదండ్రులు లేకపోతే ఆ బాధ ఎలా ఉంటుందో తాను అనుభవించానని తెలిపారు. తల్లిదండ్రులు లేని గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు తాను ఎప్పుడూ అండగాఉంటానన్నారు. అలాంటి విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకంగా వాట్సాప్ లో గ్రూప్ పెట్టి వారికి అవసరమైన సహాయం చేసేందుకు తాను ఎప్పుడు ముందుంటాని తెలిపారు. ఇప్పటికే పదిమందిని తల్లిదండ్రులు లేని పిల్లలను దగ్గరకు తీసుకొని వారిని చదివిస్తున్నట్లు తెలిపారు. తొలుత శింగరాయకొండ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయి నగర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా ఊళ్ల పాలెం వెళ్లారు. అక్కడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం బంధువులు, మిత్రులు, చిన్ననాటి స్నేహితులను ఆప్యాయంగా పలకరించారు. తొలుత పాకనాటి సుబ్బారెడ్డి , కాళహస్తి వెంకారెడ్డి , వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి , రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి చైతన్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.


ఉదయ్ కృష్ణారెడ్డి స్వాగతం పలుకులుతున్న గ్రామస్తులు

ప్రతి ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాలి

ప్రజాశక్తి-కొండపి

ఓటర్ జాబితాలోని ప్రతి ఓటుకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేయాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అరవకుమార్ తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ అధికారులతో శనివారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అవరకుమార్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే రెండో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి తహశీల్దారు పి. మురళి,మర్రిపూడి తహశీల్దారు జ్వాలా నరసింహం, జరుగుమల్లి తహశీల్దారు జనార్ధన్, పొన్నలూరు తహశీల్దారు పుల్లారావు,టంగుటూరు తహశీల్దారు ఆంజనేయులు, సింగరాయకొండ డిప్యూటీ తహశీల్దారు ముస్తాక్,ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు సురేఖ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, వైసిపి పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు షేక్ వన్నూరు, వివిధ పార్టీ నాయకులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో ఓటర్ల జాబితా స్వచ్ఛకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ అధికారి మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. వరకుమార్ తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నాలుగు మండలాల తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరకుమార్ మాట్లాడుతూ ఆధార్ సీడింగ్, నూతన ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణల గురించి రాజకీయ పార్టీ నాయకులతో చర్చించారు. అన్ని రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితా స్వచ్ఛతీకరణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీమకుర్తి తహశీల్దారు ఆర్.బ్రహ్మయ్య, సంతనూతలపాడు తహశీల్దారు ఆదిలక్ష్మి, మద్దిపాడు తహశీల్దారు నారాయణ, నాగులుప్పలపాడు డిప్యూటీ తహశీల్దారు వాసుదేవారావ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గొల్లపూడి సుబ్బారావు, పమిడి వెంకటేశ్వర్లు, పూసపాటి వెంకట్రావు, వేమా శ్రీనివాసరావు, తాతినేని రాము, డి.నాగరాజు, తుమ్మల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అరవకుమార్


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

వివాహ వేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-తాళ్లూరు

మండల పరిధిలోని తోట వెంగన్నపాలెంలో దొనకొండ ఎంపిపి బొరిగొర్ల ఉషామురళి సోదరుడు శివశంకర్, శ్రావ్య వివాహ వేడుకలు గురువారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు ఉషా మురళి, సునీత, బ్రహ్మానందరెడ్డి, దొనకొండ మండల వైసిపి అధ్యక్షుడు కాకర్ల కష్ణారెడ్డి, మాజీ ఎంపిపి పోశం మధుసూదన్‌రెడ్డి, నాగంబొట్లపాలెం సర్పంచి చిమటా సుబ్బారావు, మాజీ సర్పంచి పులి కష్ణారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-తాళ్ళూరు

రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఆధారంగా పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని తాళ్లూరు ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని మాధవరం రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు భూసార పరీక్షా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ బి.ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి ఎ.వెంకటేశ్వర్లు, విఆర్‌ఒ రమణ, విఎఎ భార్గవ్, రైతులు పాల్గొన్నారు.

మట్టినమూనాలు సేకరణ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

రాష్ట్ర ప్రభుత్వం భూసార పరీక్షలు ఆధారంగా రైతులకు సూక్ష్మ పోషకాలు రాయితీపై అందజేయాలనే ఉద్దేశ్యంతో మట్టి నమూనాల సేకరణ లక్ష్యాలను ప్రతీ మండలానికి ఇచ్చినట్లు ఎఒ ప్రసన్న రంగలక్ష్మీ శుక్రవారం తెలిపారు. కొనకనమిట్ల మండలంలో 990 మట్టి నమూనాలు సేకరించి ఒంగోలులోని భూసార పరీక్షా కేంద్రానికి పంపనున్నట్లు ఆమె తెలిపారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది భూమి ఆధారంగా ప్రతి రెండున్నర ఎకరాలకు ఒక నమూనా సేకరిస్తారన్నారు. జిపిఎస్ ఆధారంగా నమూనాలు సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. ఫలితాలు సమాచారం కూడా రైతు చరవాణికి తెలుగులో అందేలా సాఫ్ట్‌వేర్ రూపొందించారన్నారు.రైతులు రైతు భరోసా కేంద్రం సిబ్బంది ద్వారా మట్టి నమూనా తీయించి భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని తెలిపారు.


వివాహ వేడుకల్లో కదిరి పార్థసారధి

వివాహ వేడుకల్లో 'కదిరి'

ప్రజాశక్తి-సిఎస్.పురం

సిఎస్‌పురం మండలం గుంతచెన్నంపల్లె పంచాయతీ పరిధిలోని పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన పందిళ్ళ వెంకటస్వామి కుమారుడు పందిళ్ళ రమేష్ వివాహ వేడుకలు గురువారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకల్లో కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, పలువు రు నాయకులు పాల్గొని నూతన వరుడు రమేష్‌ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




వెంకట్రామయ్యను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నేతల పరామర్శ

ప్రజాశక్తి - కొల్లూరు

ఈనెల 8న పిడుగుపాటుకు గుర్రె గొర్రెలు, మేకలు చనిపోయిన కారుమూరి వెంకట్రామయ్య కుటుంబాన్ని సిపిఎం నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి బోనిగల సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో గొర్రెలు, మేకలు, పశువులు పొలాల్లో ప్రతిరోజు మేపుకుంటూ ఉంటారని, స్థానికంగా ఉన్నవే కాక సుదూర ప్రాంతాల నుండి వచ్చే జీవాల కూడా ఈ ప్రాంతాల్లో మేపుకుంటూ ఉంటారని తెలిపారు. దురదృష్టవశాత్తు గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడటంతో 21 జీవాలు చనిపోగా 9 జీవాలు తీవ్రంగా గాయపడ్డాయని అన్నారు. చనిపోయిన జీవాల విలువ రూ.5లక్షలు ఉంటొచ్చని ప్రభుత్వ యంత్రాంగం స్పందించి స్థానిక తహశీల్దారు ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. స్థానిక వెటర్నరీ డాక్టర్ గాయపడ్డ జీవాలకు చికిత్స అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం వేమూరు కార్యదర్శి బి ఆగస్టీన్, నాయకులు గోళ్ళ రాంబాబు, ధూళిపాళ్ల సాంబశివరావు, కనపర్తి సుబ్బారావు ఉన్నారు.



వరుడిని ఆశీర్వదిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

వరుడికి గొట్టిపాటి ఆశీర్వాదం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని కామేపల్లికి చెందిన కురిచేటి విశ్వరూపాచారి కుమారుడు రాజగోపాలాచారి వివాహానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో టిడిపి నాయకులు జాష్టి హనుమంతరావు ఇటీవల మరణించగా ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్, మాజీ ఎంపిపి ఎస్ ఏడుకొండలు, సర్పంచి గుండపునేని సురేష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్, చేవూరి వాసురెడ్డి పాల్గొన్నారు.



మండల పరిషత్ సమావేశంలో ఎంపిపి పులగం రజిని

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

గ్రామాల్లో ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎంపిపి పులగం రజిని అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంకు అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడారు. బోర్లు మరమ్మత్తులు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎ. లక్ష్మీనారాయణ, తహశీల్దారు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ భాస్కరరావు, ఎంపిటిసిలు సుజాత, జి సతీష్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు బండారుపల్లి శ్రీనివాసరావు, నాగరాజు, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది లక్ష్మణకుమార్, చిట్టి బాబు, సంజీవరావు, సుభాషిణి, షాలిని పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

నియోజకవర్గంలోని 33 మంది లబ్దిదారులకు రూ.34.77 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చిలకలూరిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సరే పేద ప్రజల పాలిట కూటమి ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని అన్నారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్‌ఓసీలు అందజేస్తూ పేదల ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు.

దేవాదాయ శాఖ మంత్రికి ఆహ్వానం




ఆనంకు ఆహ్వాన పత్రం అందిస్తున్న నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

అంగరంగ వైభవంగా జరిగే బాపట్ల భావనారాయణ స్వామి రథోత్సవానికి దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఈ నెల 12న జరిగే భావనారాయణ స్వామి దివ్యరథో త్సవంలో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలిపారు. ఈఏడాది జరిగే రథోత్సవానికి నూతన రథం తయారు చేసి ఆ రథంలో రథోత్సవం నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎ వెంట తెలుగుదేశం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ ఉన్నారు.

అద్దంకి : మండలంలోని శింగరకొండలో మహాదివ్య కుంభాభిషేక మహోత్సవానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శుభ ఆహ్వాన పత్రిక దేవస్థానం సహాయ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు, దేవస్థానం అర్చకులు శుక్రవారం అందజేశారు. స్వయంభూ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ వైభవాన్ని మరింత పెంపొం దించేందుకు కృష్ణ యజుర్వేద హవన సహిత మహా కుంభాభిషేక మహోత్సవం ఘనంగా జరగబో తోందని తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులచే శాంతి మంత్రోచ్చారణ మధ్య వేదాశీర్వ చనాలు మంత్రికి అందించారు. అనంతరం శ్రీ ప్రసన్నాం జనేయ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో వేద పండితులు హరిశంకర అవధాని, అర్చకులు ఎస్ఎస్ ఆచార్యులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న తిమ్మనాయుడు

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - బాపట్ల

పౌర సరఫరాల సంస్థలో హమాలీలుగా పనిచేస్తున్న కార్మికులు ఈనెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో పాల్గొంటున్నట్లు పౌర సరఫరాల జిల్లా మేనేజర్‌కు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బి రత్నరాజు మాట్లాడుతూ హమాలీ కార్మికులందరినీ 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ రంగంలో సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) మాదిరిగా వేతనాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు షేక్ కాలేషావలి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ పాల్గొన్నారు.



సమ్మె నోటీసు అందిస్తున్న హమాలీలు

క్లాస్-బి కోరుతూ సంతకాల సేకరణ

ప్రజాశక్తి - చీరాల

ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఐఎల్‌టిడి కంపెనీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కంపెనీ గేటు వద్ద బదిలీలను క్లాస్ బీగా చేయాలని కోరుతూ శుక్రవారం సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి సుధాకర్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా క్యాజువల్స్ ఎదురు చూస్తున్న లైన్ టు ప్రారంభమై మాన్ పవర్ కావాల్సి వచ్చిందని అన్నారు. కావున యాజమాన్యం బదిలీ వర్కర్లుగా గుర్తించాలని, బయట ఎక్కువ కూలీ వస్తున్నా కంపెనీని నమ్ముకుని పని చేసే వారికి యాజమాన్యం న్యాయం చేయాలని అన్నారు. అదే విధంగా కెవైసి కానీ కార్మికులను పనిలోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ గౌరవాధ్యక్షుడు ఎం వసంతరావు, పి కాలేషా, సిహెచ్ భాస్కర్, పి తిరుమలరావు, కొండ్రు ఎలీషా, చల్ల బాలాజీ, రత్నరాజు, యేసు రత్నం పాల్గొన్నారు.



ఐటిసి గేటు వద్ద సంతకాలు సేకరిస్తున్న ఫెడరేషన్ నాయకులు



రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

రోడ్ల పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - అద్దంకి

నియోజకవర్గ పరిధిలో జరిగే బీటీ రోడ్ల నిర్మాణ పనుల ను మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం పరిశీలిం చారు. రోడ్ల నిర్మాణం, నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ తప్పక ఉండాలని సూచించారు. పనులు జరుగు తున్న తీరు, నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. రోడ్ల నాణ్యత పర్యవేక్షణ బాధ్యత అధికారులు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దమ్ము చక్రాల వాహనాల వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అన్నారు. ఈ విషయంలో సంబంధిత ప్రాంత ప్రజలే బాధ్యత తీసుకుని వాహనాల రాకపోకలను కట్టడి చేయాలని కోరారు. తమ ప్రాంత రోడ్లు బాగుండాలంటే దమ్ము చక్రాల వాహనాలను రోడ్లపైకి అనుమతించ కుండా అధికారులతో పాటు స్థానికులు చూడాలని అన్నారు. పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.24 కోట్లతో అంచనాలు రూపొందించి నిధుల కోసం సంబంధిత శాఖకు పంపామని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాల్లోనూ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టి ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు.




బోధనోపకరణాలు పంపిణీ చేస్తున్న ఎంఇఒ సుధాకరరావు

ప్రత్యేక బోధనోపకరణాలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు విద్యార్థులకు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ కిట్లను ఎంఇఒ బూదాటి సుధాకరరావు చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. సమగ్ర శిక్ష ద్వారా మంజూరైన ప్రత్యేక బోధనా సామాగ్రిని ఆయన అందజేశారు. బడి వరకు నడవలేక, బుద్ధిమాంద్యత వలన ఇంటివద్దనే విద్య పొందుచున్న కట్ట కిందపాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి జడా సందీప్, ధర్మవరం (హెచ్) ప్రాథమిక పాఠశాల విద్యార్థిని జంగ్రాజు పల్లి మేరీ పుష్ప, ఎన్‌టిఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన కొండా వెంకట గోపీచంద్‌కు ప్రత్యేక బోధనోపకరణాల కిట్ బ్యాగులు అందజేశారు. ఈ సంద ర్భంగా సుధాకరరావు మాట్లాడుతూ ఒక్కొక్క కిట్ రూ.15 వేల విలువ ఉంటుందని తెలిపారు. వీటిని సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. వీటి తో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తే వీరి అభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్నాథం బాబూరావు, కందుల గంగాధర్, సిఆర్పి రామకృష్ణ, కొంగల శ్రీనివాసు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాత జరుగుల ఆంజనేయులు

రూ.1.16లక్షల విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖ మండప నిర్మాణానికి జె పంగులూరు మండలం జాగర్లమూడివారి పాలెంకు చెందిన జరుగుల ఆంజనే యులు దేవస్థానం సహాయ కమిషనర్, నిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడుకు రూ.1.16లక్షల విలువైన చెక్కును శుక్రవారం అందించారు. కార్యక్రమంలో దాత సహచరులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న టూటౌన్ సిఐ శ్రీనివాసరావు

శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతర కృషి

- ఎస్‌పి ఏ.ఆర్ దామోదర్

- జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా, అంతర్గత భద్రత దృష్ట్యా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రధాన రోడ్డు మార్గాలు, రద్దీ ప్రాంతాలు, ముఖ్య కూడళ్ళు, ప్రజలు ఎక్కువగా సంచరించే, నిరంతరం రద్దీగా ఉండే ప్రదేశాలలో పోలీస్ అధికారులు, సిబ్బంది, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. జిల్లాలో విస్తృతంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్ లు, సరిహద్దు చెక్‌పోస్టులు, ఇలా అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలను నియంత్రించడానికి తనిఖీలు మరింత పటిష్టపరిచామన్నారు. ఒకవైపు వాహనాలు తనిఖీ చేస్తూనే పోలీసులు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఏమైనా అనుమానస్పదంగా బ్యాగులు, వ్యక్తులు ఇతర వస్తువులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 సమాచారం అందించాలని జిల్లా ఎస్‌పి సూచించారు. శుక్రవారం జిల్లావ్యాప్తంగా జరిగిన తనిఖీలలో ఆయా పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బర్లీ పొగాకును వెంటనే కొనాలి

రైతు, కౌలు రైతుసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

బర్లీ పొగాకును వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నాగులుప్పలపాడు బస్టాండ్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.జయంతి బాబు, పమిడి వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వం పునరాలోచించి రూ.100 కోట్లు కేటాయించి రైతుల వద్ద ఉన్న బర్లీ పొగాకు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బర్లీ పొగాకు రైతులందరినీ ఐక్యం చేసి త్వరలో కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బర్లీ పొగాకు రైతులందరూ పాల్గొనాలని, అప్పుడే సమస్య పరిష్కారమవుతుందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, కాకాని సుబ్బారావు, పాలపర్తి యోనా, హజరత్తయ్య, మండవ ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

తాగునీటి సమస్యలపై ముందస్తు చర్యలు

- 9618055155 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

- కలెక్టర్ తమీమ్ అన్సారియా



కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్, అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై వేసవిలో తాగునీటి సరఫరాపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడా ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడరాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, అందుకనుగుణంగా వేసవిలో సురక్షిత తాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించేందుకు రక్షిత తాగునీటి పథకాలలోని ఫిల్టర్ బెడ్స్‌కు మరమ్మతులు చేయించాలన్నారు. ప్రజల తాగునీటి అవసరాల కోసం ఒంగోలు జల్ శక్తి కేంద్రంలో 9618055155 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా టోల్ ఫ్రీ నెంబర్ అవగాహన కోసం రూపొందించిన వాల్ స్టికర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఒ బి.చిరంజీవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు, డిపిఒ జి.వెంకటనాయుడు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సురక్షిత నీరు అందించటంపై ప్రత్యేక దృష్టి

గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించేలా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ తమీమ్అన్సారియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని గ్రీవెన్స్ హాలులో కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న పంచాయతీరాజ్ కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఒ బి. చిరంజీవి, డిపిఒ జి.వెంకట నాయుడు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ నారాయణ

రూ.4559 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

డిఆర్‌డిఏ ప్రతిపాదనలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఈ ఆర్థిక సంవత్సరం రూ.4559 కోట్లతో వార్షిక రుణప్రణాళిక రూపొందించినట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి నారాయణ ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం టిటిడిసి ట్రైనింగ్ సెంటర్‌లో ప్రకాశం జిల్లాలోని 38 మండలాలలోని సిబ్బంది శిక్షణ మరియు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఈ ఏడాది యాక్షన్ ప్లాన్ క్రింద ఏప్రిల్‌లో అన్ని సంఘాలకు ఋణాల అవసరాల కోసం సర్వే నమోదు చేయడం జరిగిందన్నారు వీటిలో ఫార్మ్ సెక్టార్ క్రింద రూ.1226 కోట్లు, నాన్ -ఫార్మ్ సెక్టార్ క్రింద రూ.407 కోట్లు మరియు ఇతరుల అవసరాల కోసం రూ.2023 కోట్లు, సొంత అవసరాల కోసం రూ.2926 కోట్లు సభ్యులు రుణాలు కోరడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మొదటి క్వార్టర్ అనగా జూన్ లోపు అందించవలసిన రుణాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేయడంపై ఏరియా కోఆర్డినేటర్స్, ఎ పి ఎం లు, మరియు సిసి లకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. సభ్యులకు అందించే ఋణాలు బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, సిఫ్ ఇతర బ్యాంకు పథకాల ద్వారా అందించుటకు ప్రతి సంఘ సభ్యురాలి దగ్గర కూర్చొని ప్రణాళిక తయారుచేసి సి సి నుండి ఏపీఎంకు ఏపీఎం నుండి బ్యాంకర్ లాగిన్ కు పంపవలసిందిగా పేర్కొన్నారు. సెర్ప్ ఏర్పడి 25 సంవత్సరాలైన సందర్భంగా జరుగు సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా జూన్ నెలలో జిల్లాకు 1100 యూనిట్లుతో మహిళలతో ఏర్పాటు చేయడానికి బ్యాంకు రుణాలు ఏర్పాటు చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు.

ఫారం పాండ్స్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఫారం పాండ్స నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తుండటంతో లక్ష్యాల మేరకు వీటి నిర్మాణాలను పుర్తిచేయాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మండల ప్రత్యేక అధికారులను, ఎంపిడిఒలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, డ్వామా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధి హామీలో చేపట్టిన పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీలో చేపట్టిన పనుల పురోగతితో పాటు లేబర్ మొబిలైజేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మే నెలను ఫారం పాండ్స మాసంగా ప్రకటించారని, ఈ మాసంలో 1680 ఫారం పాండ్స నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. నెలాఖరు నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్స నిర్మాణాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు దష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా కూలీలకు రోజువారి సగటు వేతనం పెరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డ్వామా పిడి జి.జోసెఫ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఏపిడిలు, ఏపిఓలు పాల్గొన్నారు.

అంధులకు ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం, బాపట్ల జిల్లాలోని అంధులకు (చూపు లేని వారికి) వృత్తి మరియు సామాజిక జీవితంలో అవలంబించవలసిన నైపుణ్యాల పట్ల మూడు నెలలు పాటు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన ఒక ప్రకటనలో తెలిపారు. 'అంధుల జాతీయ సాధికారిక సంస్థ, చెన్నై' వారు 2025-26 సంవత్సరానికి మొత్తం నాలుగు బ్యాచ్‌లలో శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ సమయంలో భోజనం, వసతి ఉచితంగా కల్పించి.. ప్రత్యేక భత్యం కూడా ఇస్తారని, కావున ప్రకాశం మరియు బాపట్ల జిల్లాలోని అంధులు సదరు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

వారాంతపు లక్ష్యాలు నిర్దేశించుకోండి

- పీఎం జన్ మన్ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకుని ఇళ్ల నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో హౌసింగ్ శాఖపై సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12న సామూహికంగా గహ ప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటంతో జిల్లాలో లక్ష్యం మేరకు ఇళ్లనిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఆప్షన్-3, పిఎం జన్ మన్ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పిఎం జన్‌మన్ ఇళ్ళ నిర్మాణంలో పురోగతిని నేరుగా ప్రధానమంత్రి కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం చేస్తుండటంతో ఈ డబ్బులను కేవలం ఇళ్ల నిర్మాణాలకే లబ్ధిదారులు ఉపయోగించుకునేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇది కేవలం హౌసింగ్ డిపార్ట్మెంట్ పని అంటూ ఎంపిడిఒలు తేలికగా తీసుకుంటే ఊరుకోనని ఆమె హెచ్చరించారు. మండల స్థాయి ప్రత్యేక అధికారులు కూడా ఈ విషయంపై మరింత దష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్, జడ్పీ సిఈఒ బి.చిరంజీవి, మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, హౌసింగ్ ఈఈలు, డిఈఈలు, ఏఈఈ లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఆధార్ కార్డుల జారీలో నిర్లక్ష్యం తగదు

ఆరేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డులు జారీ చేసేలా చూడడంలో నిర్లక్ష్యం తగదని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. సంబంధిత అధికారులతో శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాల్లో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ఆధార్ కార్డు ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సైతం ఈ విషయంపై ప్రత్యేక దష్టి సారించి.. సమీక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ దష్ట్యా జనన ధృవీకరణ పత్రం ఉన్న చిన్నారులకు తక్షణమే ఆధార్ కార్డుల జారీ కోసం వివరాలను నమోదు చేయించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జనన ధృవీకరణ పత్రాలు లేని చిన్నారులు గుర్తించి వారు జన్మించిన ఆసుపత్రుల వివరాలు తెలుసుకొని ఏ విధంగా జనన ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చో వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల ద్వారా అందే సేవలు 'మన మిత్ర' యాప్‌లో కూడా అందుబాటులో ఉన్నాయని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జడ్పీ సిఈఒ బి.చిరంజీవి, మండలాల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సిడిపిఓలు పాల్గొన్నారు.

పకడ్బందీగా చిన్నారుల గుర్తింపు సర్వే

దుర్బలమైన (వల్నరబుల్) చిన్నారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇలాంటి పిల్లల సమగ్ర ఎదుగుదలే లక్ష్యంగా జిల్లాలో 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బంగారు బాల్యం కార్యక్రమ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఇందుకోసం దుర్భలమైన పిల్లల వివరాలను సేకరించేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మొబైల్, వెబ్ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. ఈ యాప్ లో పొందుపరిచిన వివరాలను, పనితీరును బంగారు బాల్యం నోడల్ ఆఫీసర్ గిరిధర్ శర్మ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో మండలాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఎంఈఒలు, సిడిపిఒలు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ జాతీయ సమావేశానికి భట్టు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల


నారాయణభట్టు


ఈ నెల 13, 14 తేదీల్లో జరిగే జాతీయ రెడ్ క్రాస్ సర్వసభ్య సమావేశాలకు జిల్లా నుండి రెడ్ క్రాస్ ప్రతినిధిగా డిఎస్ నారాయణబట్టు హాజరు కానున్నారు. ఈ మేరకు ఆయనకు జాతీయ రెడ్ క్రాస్ నుండి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. ఢిల్లీలో జరుగే కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖా మాత్యులు, జాతీయ రెడ్ క్రాస్ ఛైర్మన్ జెపి నడ్డా ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భారత రాష్ట్రపతి, రెడ్ క్రాస్ జాతీయ అధ్యక్షులు ద్రౌపది ముర్ము విశిష్ట అతిధులుగా పాల్గొని జాతీయ రెడ్ క్రాస్ దిశా నిర్దేశం చేస్తారు. అన్ని రాష్ట్రాల నుంచి ఎంపికైన సీనియర్ ప్రతినిధులు ఈ విస్తృత కార్యాచరణలో భాగస్వామ్యం వహిస్తారు. ఈ కార్యక్రమలో జిల్లా ప్రాతినిధ్యాన్ని పొందటం ద్వారా సేవాక్షేత్ర విస్తరణకు అవకాశం వుంటుందని ఆయన తెలిపారు.

లారీ ఢీ కొని తాపీ మేస్త్రి మృతి

ప్రజాశక్తి - చీరాల


కుంచాల సురేష్ (34)

రోడ్డు ప్రమాదంలో తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన చీరాల, ఒంగోలు 216 జాతీయ రహదారిపై మన్నం అపార్ట్మెంట్ సమీపంలో శుక్రవారం జరిగింది. పట్టణంలోని విటల్ నగర్‌కు చెందిన కుంచాల సురేష్ (34) తాపీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే సిమెంట్ పని చేసేందుకు ద్విచక్ర వాహనంపై చీరాల నుండి వేటపాలెం మండలం కటారిపాలెం వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ప్రమాదవశాత్తు ఢీ కొట్టింది. ఈ ఘటనలో సురేష్‌కు తీవ్ర గాయాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా క్షతగాత్రుడుని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే అతని పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యవసర చికిత్స అందిస్తుండగా ఏరియా వైద్యశాల్లోనే మృతి చెందాడు. వైద్యులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


గుంటలు పడ్డ రోడ్డు దృశ్యం

గుంతలతో తాటిపర్తివారిపాలెం రోడ్డు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు నుంచి గంగవరం రోడ్డు మీదగా తాటిపర్తి వారిపాలెం, పల్లెకు పోయే రోడ్డు గుంటల మయమైంది. ఈ రోడ్డుపై ప్రయాణం నరకయాతనగా ఉందని పాదచరులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019లో వైసీపీ అధికారానికి రాకముందు ఈ రోడ్డును టిడిపి ప్రభుత్వ హయాంలో మెటల్ రోడ్డును తారు రోడ్డుగా నిర్మించారు. ఈ రోడ్డు కుండా తాటిపర్తి వారిపాలెం, పల్లె, ఇంకొల్లు శివారు గ్రామమైన తాటిపర్తి వారిపాలెం పల్లెకు ప్రజలు వ్యవసాయ పనులకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఈ రోడ్డు నుండి గంగవరం రోడ్డు మీదుగా ఇంకొల్లు పలు రకాల పనులకు నిత్యం వస్తూ ఉంటారు. ఈ రోడ్డుపైన ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు సులువైన, తేలికైన వాహనాలు మాత్రమే రాకపోకలు కొనసాగిస్తూ ఉంటాయి. పెద్ద ట్రాఫిక్ రద్దీ లేకపోయినప్పటికీ రోడ్డు పూర్తిగా దెబ్బతింది. నాణ్యత లోపంతో ప్రస్తుతం ఈ రోడ్డు గుంటల మాయమై రాకపోకలకు నరకయాతనగా మారిందని ప్రజలు అంటున్నారు. ఈ రోడ్డును మళ్ళీ తారు రోడ్డుగా పునర్నిర్మాణం చేయాలని కోరుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట


అర్జీలు పరిశీలిస్తున్న నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజలు అందించే అర్జీల్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అందిన సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు పురమాయించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలు ఎప్పటికప్పుడు పరిశీలించి ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా పరిష్కారం అయ్యే విధంగా పరిశీలిస్తామన్నారు. సహేతుకమైన సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి సమాచారం అందజేయ నున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చీరాల : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్లో వచ్చిన అర్జీలపై నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. 750 అర్జీలు రాగా పెన్షన్ 100 అర్జీలు, ఇళ్ల స్థలాలు 630 అర్జీలు, ఇతర సమస్యలు 20 అర్జీలు అందయాన్నారు. తెలుగు యుత నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె : మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఆయన సోదరుడు అనగాని శివప్రసాద్ సూచనలతో స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ శుక్రవారం నిర్వహించారు. ప్రజల వివిధ సమస్యలపై నుండి 40 అర్జీలు వచ్చాయని కార్యాలయ ఇన్చార్జ్ జీవి నాగేశ్వరరావు తెలిపారు. వీటిలో నివేశన స్థలాలు, భూ సమస్యలు పరిష్కారం వంటి సమస్యలపై అర్జీలు ప్రజలు ఇచ్చినట్లు తెలిపారు. సమస్యలను మంత్రి సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పిఎ ఎం సుబ్బారావు, జివి నాగేశ్వరరావు, సూరి రాజు, వి శివ సుబ్రహ్మణ్యం, దేవగిరి రవిశంకర్, టిడిపి కన్వీనర్ రేపల్లె రామాంజనేయులు, ఎన్‌వి ఉమామహేశ్వరరావు, బిజెపి మహిళా ప్రతినిధి నాగ లీల పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య


రేపల్లెలో వినతులు స్వీకరిస్తున్న జివి నాగేశ్వరరావు

అంబేద్కర్ జీవిత చిత్రం వీక్షించండి

ప్రజాశక్తి - చీరాల

రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితంపై రూపొందించిన నాటక ప్రదర్శనను కుటుంబ సమేతంగా అందరూ చూడాలని కెవిపిఎస్ రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి టి కృష్ణమోహన్ కోరారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవనంలో ఈనెల 10న సాయంత్రం 7 గంటలకు అంబేద్కర్ జీవిత చరిత్ర నాటిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటిక ప్రదర్శనపై ప్రచురించిన కరపత్రం శుక్రవారం పంపిణీ చేశారు. ఆధునిక రంగస్థలం అరుగుపైన విశ్వజ్ఞాని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రం, నాటకం కెవిపిఎస్ ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ సహకారంతో సంఘం, చరణం, గచ్చామి అనే కళారూపం ద్వారా సామాజిక చైతన్య సాంస్కృతి ఉత్సవాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 22న కర్నూలులో ప్రారంభమైందని అన్నారు. సమాజమే తన కుటుంబంగా భావించి కన్నబిడ్డ చావును కూడా వెలివాడల బతుకు భద్రత కోసం త్యాగించి, మనవాదపై పోరాటం నిర్వహించిన భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శవంతం అన్నారు. అలాంటి మహనీయులు అంబేద్కర్‌పై కేంద్ర ప్రభుత్వం విషం జిమ్ముతున్న నేపథ్యంలో ఆయన త్యాగాలను ప్రజలకు తెలియజేయడం కోసం ఈ నాటకం ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్ జయరాజు, కెవిపిఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎన్ బాబురావు, కౌలు రైతు సంఘం నాయకులు పి కొండయ్య పాల్గొన్నారు.



అంబేద్కర్ జీవిత చిత్ర కరపత్రం

రైతులు మ్యుటేషన్ చేయించుకోవాలి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కోటపాడు రెవిన్యూ గ్రామ పరిధిలోని రైతులంతా ఈనెల 12లోపు ముటేషన్ చేయించుకోవాలని తహశీల్దారు పి సింగారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రత్యాత్మకంగా చేపట్టిన రీసర్వేలో భాగంగా మండలంలోని కోటపాడు గ్రామం ఫెస్2లో ఎంపికైందని తెలిపారు. ప్రస్తుతం రీ సర్వే ప్రక్రియలో భాగంగా చనిపోయిన వారి నుండి వారసులకు రావలసిన భూమికి, కొనుగోలు ద్వారా సంక్రమించి రెవెన్యూ రికార్డుల్లో మార్చవలసిన భూమికి, అనుభవ సాగులో ఉండి రెవెన్యూ రికార్డుల్లో నమోదు కాని భూమికి రైతులు ముటేషన్స్ నమోదు చేసుకోవాల్సి ఉందని తెలిపారు. ఇందుకుగాను కోటపాడు రెవెన్యూ పరిధిలో చుట్టూ ఉన్న రేణింగవరం, జనకవరం, ముప్పవరం, బైటమంజులూరు, అలవలపాడు, కోటపాడు గ్రామాల్లోని రైతులకు వ్యవసాయ భూములు ఉన్నాయని తెలిపారు. కొండమూరు పరిధిలోని వ్యవసాయ భూములు ఉన్న రైతులు ముటేషన్స్ నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు కొండమూరు విఆర్ఒ జె రవిని కలిసి వివరాలు తెలిపి ముటేషన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈనెల 10, 11 తేదీలు సెలవులు అయినప్పటికీ సచివాలయంలో విఆర్ఒ, రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఒక్కో గొర్రెకు రూ.25వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - చీరాల

కొల్లూరు మండలంలోని అనంతవరంలో పిడుగుపాటుతో 23 గొర్రెలు పొట్టేలు మృతి చెందాయని, ఒక్కో గొర్రెకు రూ.25వేలు ఆర్థిక సాయం అందజేసి బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు శేషు, కార్యదర్శి బుర్రి ఆంజనేయులు, చేతివృత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి కొండయ్య శుక్రవారం కోరారు. ఈ సందర్భంగా చనిపోయిన గొర్రెలకు పశు సంవర్ధక శాఖ అధికారుల పోస్టుమార్టం నిర్వహించారని అన్నారు. మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు.


ఆపరేషన్ సింధూర్‌కు పట్టణ ప్రజల సంఘీభావం

సింధూర్‌కు సంఘీభావ ర్యాలీ

ప్రజాశక్తి - అద్దంకి

ఆపరేషన్ సింధూర్‌కు పట్టణ ప్రజలు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ సైనికులు చాగంటి శేషారెడ్డి మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదులు సృష్టించిన నరమేధానికి భారత్ సైనికులు దీటైన జవాబు ఇస్తున్నారని అన్నారు. భారత్‌కు ఏ విధంగాను చాలని పాకిస్తాన్ భారత్‌ను ఉగ్రవాదంతో రెచ్చగొడితే ఏమవుతుందో పాకిస్తాన్ చూడాలని అన్నారు. భవిష్యత్తులో భారతదేశం అంటే ఏంటో ఆపరేషన్ సింధూర్ తెలియజేస్తుందని శేషారెడ్డి అన్నారు. నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో యాత్రికులు, అమాయకుల ప్రాణాలను భార్య ఎదుట భర్తను, బిడ్డలు ఎదుట తండ్రిని కాళ్లు పట్టుకున్న కనికరం నిర్ధాక్షణంగా 26 మందిని కాల్చిన చంపిన ఉగ్ర మూకలకు భారతదేశం ఆపరేషన్ సింధూర్ ప్రకటించిందని అన్నారు. ఒకరికి వందమంది చొప్పున ఉగ్ర మూకలకు దీటుగా ఆపరేషన్ సింధూర జవాబు ఇస్తుందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల భారత్‌ను రెచ్చగొట్టి పాకిస్తాన్ ఉనికిని కోల్పోయే స్థితికి తెచ్చుకుందని అన్నారు. యుద్ధంలో నిన్న అమరులైన కర్నూలు వాసి సైనికుడు మురళి నాయక్‌కు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ ఖాసీం సాహెబ్, షేక్ మహబూబ్, దివాకర్ దత్త, కావూరి రఘుచందు, పెండ్యాల రామాంజనేయులు, మల్లాది శ్రీనివాసరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, పరిటాల భారత్, పరిటాల పవన్, శ్రీను, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన రామాలయ సప్తాహం

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని అన్నంబోట్లవారిపాలెంలో వేంచేసి యున్న శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. భక్త సమాజం వారిచే నిర్వహిస్తున్న 32వ వార్షికోత్సవ సప్తాహం పూర్ణాహుతితో శుక్రవారం ముగించారు. రామ నామ సప్తాహం 8వ రోజు శుక్రవారం ముగించారు. తాళపు భజన, కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అన్నసంతర్పణ చేశారు.

మూలనపడ్డ నిఘా స్పీడ్ బోట్లు



నిరుపయోగంగా మెరైన్ స్పీడు బోట్లు

ప్రజాశక్తి - బాపట్ల

సముద్రజల మార్గాన ఉగ్రవాదుల చర్యలను పసికట్టేందుకు ఏర్పాటు చేసిన మెరైన్ స్పీడ్ బోట్లు మరమ్మత్తులకు గురై మూలనపడి మూలుగు తున్నాయి. రాష్ట్రంలోని 954 కిలోమీటర్లు విస్తరించిన సముద్ర మార్గంలో గస్తీ కోసం ఆరేళ్ల క్రితం ప్రభుత్వం 18 స్పీడు బోట్లను కేటాయించింది. రూ.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బోట్లు ఒకటి రెండేళ్ళ మాత్రమే పని చేశాయి. ఆ తర్వాత సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తడంతో మరమ్మత్తులకు నోచుకోక మూల పడటంతో వాటి ఆలనా పాలన వదిలేశారు. తాజాగా మెరైన్ స్పీడ్ బోట్లు మెరైన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెక్కిరిస్తూ కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో 21 పోలీసు స్టేషన్ల పరిధిలో వీటిని ఏర్పాటు చేశారు. తొలిసారి ప్రయోగాత్మకంగా ఆరు జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఇచ్ఛాపురం నుండి శ్రీహరికోట వరకు విస్తరించిన బాపట్ల సూర్యలంక, దుగ్గరాజుపట్నం, మచిలీపట్నం, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లోని ఆరు జిల్లాల్లో 18 స్పీడ్ బోట్లను ఏర్పాటు చేశారు. వీటి మరమ్మతులకు నిధులు మంజూరు కాకపోవడంతో బోట్ల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.

సముద్ర జల మార్గాలపై నిఘా అవసరం

ఇటీవల పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి అనంతరం జరిగిన పరిణామాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు ఉగ్రవాదుల కదలికలపై భారత్ యావత్తు అప్రమత్తమైంది. భూ భాగంలో తనిఖీలు ముమ్మరం చేశారు. సముద్ర జల మార్గాల ద్వారా నిఘా ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించాలి. ముంబైలో జరిగిన బాంబు పేలుళ్ల తర్వాత సముద్ర జల మార్గాల ద్వారా ఉగ్రవాదుల కదలికలను కనిపెట్టేందుకు మెరైన్ స్పీడ్ బోట్ల ఆవశ్యకతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వీటిని అనేక చోట్ల ఏర్పాటు చేసింది. ఉగ్రవాదుల కదలికలను ఎప్పటికప్పుడు పసికట్టేందుకు ఇప్పుడున్న పరిస్థితుల్లో మెరైన్ స్పీడ్ బోట్ల అవసరం ఎంతో ఉందని గుర్తించారు. జలమార్గాల ద్వారా చొరబాటుదారులు దేశంలోకి ప్రవేశిస్తారని కలవర పెడుతున్న పరిస్థితుల్లో వీటి ఆవశ్యకత, అవసరాన్ని గుర్తించకపోవడం ఏమిటని ప్రశ్నలు వస్తున్నాయి. సముద్ర మార్గాన ఉగ్రవాదులు సంచరించే అవకాశాలు ఉన్నాయని గుర్తించిన కేంద్ర నిఘా విభాగం మెరైన్ స్పీడ్ బోట్ల ఆవశ్యకతను గుర్తించింది. రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన మెరైన్ స్పీడ్ బోట్లు మరమ్మత్తులు కోసం ఎదురుచూస్తున్నాయి. తక్షణం రూ.10 కోట్లైనా వీటి మరమ్మత్తులకు వెచ్చించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిల దృష్ట్యా సముద్ర తీర ప్రాంతంలో సముద్రంపై నిఘా తీవ్రతరం చేసి, గస్తీ ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



విధుల్లో మెరైన్ పోలీసు సిబ్బంది (ఫైల్‌ఫోటో)



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సంస్థాగత ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - బట్టిప్రోలు

తెలుగుదేశం సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. స్థానిక మార్కెట్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో తెలుగుదేశం మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడతూ కుటుంబ సాధికార సారదలను నియమించుకున్నామని అన్నారు. ఇప్పుడు బూత్, గ్రామ కమిటీలను పూర్తి చేసుకోవాలని అన్నారు. కొత్తగా బూతు కన్వీనర్‌కు తోడుగా కో కన్వీనర్లను నియమించుకోవాల్సి ఉందని అన్నారు. యూనిట్, క్లస్టర్ కూడా కో కన్వీనర్లను నియమించుకోవాలని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి బూత్, యూనిట్, క్లస్టర్, గ్రామ కమిటీలను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నాయకులు బట్టు మల్లికార్జునరావు, వై కరుణ శ్రీనివాసరావు, కుక్కల వెంకటేశ్వరరావు, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్ పాల్గొన్నారు.



కలెక్టర్‌ను అభినందిస్తున్న తహశీల్దారు సలీమా

కలెక్టర్‌కు అభినందనలు

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాను ప్రగతి పథంలో నడుపుతూ రెడ్ క్రాస్ సంస్థకు అత్యధిక సభ్యులు నమోదుకు కృషి చేసిన ఉత్తమ సేవలకు గవర్నరు అబ్దుల్ నజీర్ ద్వారా అవార్డు అందుకున్న కలెక్టరు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జె వెంకట మురళిని తహశీల్దారు షేక్ సలీమా అభినందించారు. కలెక్టరేట్లో కలెక్టర్ వెంకట మురళికి పూల మొక్క అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. చీరాల తహశీల్దారు గోపికృష్ణ ఉన్నారు.



కలెక్టర్‌ను అభినందిస్తున్న తహశీల్దారు నాగరాజు, ప్రభాకర్

కారంచేడు : విజయవాడ రాజ్ భవన్‌లో జరిగిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో రెడ్ క్రాస్ ద్వారా విశేష సేవలు అందించినందుకు కలెక్టర్ జె వెంకట మురళికి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ఐఆర్‌సిఎస్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట మురళిని తహశీల్దారు నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

చినగంజాం : అత్యధిక రెడ్‌క్రాస్ సభ్యత్వం చేర్పించిన కలెక్టర్ జెవి మురళి గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా తహశీల్దారు జీవిగుంట ప్రభాకరరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. విధినిర్వహణలో మరిన్ని అవార్డులు పొందాలని కోరారు.

చీరాల : జిల్లాలో అత్యధిక రెడ్ క్రాస్ సభ్యత్వం చేర్పించడమే కాకుండా ఉత్తమ సేవలు అందిస్తూ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ జె వెంకట మృళిని తహశీల్దారు గోపికృష్ణ మార్యదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. షాలు, బొకేలతో సత్కరించారు. మరిని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను చేరువ చేస్తూ మరిని అవార్డులు అందుకోవాలని కోరారు.

కొండయ్య సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - చీరాల

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య అన్నారు. పట్టణంలోని 20, 21, 22 వార్డుల్లో సుమారు 200 కుటుంబాలు ఎంఎల్ఎ కొండయ్య తోపాటు టిడిపి నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎం మహేందర్ నాథ్ సమక్షంలో టిడిపిలో చేరా రు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత వైసిపి ప్రభుత్వంలో జగన్‌రెడ్డిపాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. ప్రతి పేదవాన్ని ధనికుడిగా చేయాలనే సంకల్పంతో పి4 పద్ధతిని



కొండయ్యను గజమాలతో సత్కరిస్తున్న కార్యకర్తలు

ప్రవేశపెట్టారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యకు ప్రజలు శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల నేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సాగు హక్కు పత్రాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని కొడవలివారిపాలెం సచివాలయం పరిధిలో పంట సాగు దారుల హక్కు పత్రాలపై అవగాహన సదస్సు వ్యవసాయ, రెవిన్యూ అధికారులు సమన్వయంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు నాగరాజు మాట్లాడుతూ కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథ కాలు వర్తిస్తాయని అన్నారు. ఎఒ కె సుధీర్ బాబు మాట్లాడుతూ సాగు దారుని హక్కు పత్రాల వలన పంటల భీమా, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం, వ్యవసాయ రుణాలు అందుతాయని అన్నారు. కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవడం వల్ల ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలు వీరికి వర్తిస్తాయని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, విత్తనాలు తదితర సౌకర్యాలు పొందే అవకాశం ఉందన్నారు. గుర్తింపు కార్డు తీసుకోవలసిన రైతులు ఆయా గ్రామ విఆర్‌ఒలను, విఎఎలను కలిసి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ జగదీష్, నాయకులు కొడాలి సురేంద్ర బాబు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం: సిడిపిఒ

ప్రజాశక్తి -కారంచేడు

ఆడపిల్లలు ఎవరూ బాల్య వివాహాలు చేసుకోకూడదని ఐసిడిఎస్ సిడిపిఓ తిరుమల శెట్టి ఝాన్సీ సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర వికాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సిడిపిఓ ఝాన్సీ, సూపర్వైజర్ హిమబిందు మాట్లాడా రు. ఆడపిల్లల్లో చిన్నతనం నుండి జరిగే పునరుత్పత్తి, పెరుగుదల, జరిగే పరిణామాలు గురించి ఎఎన్ఎంలు వివరించారు. బాల్య వివాహాలు చేసుకోకూడదని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హేమలత, మౌనిక, భూలక్ష్మి, ఎఎన్ఎం జగదీశ్వరి పాల్గొన్నారు.

రేపల్లె : మే 2 నుండి జూన్ 10వరకు వేసవి ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'కిశోర వికాసం' జరుగుతుందని సిడిపిఓ ఎం సుచిత్ర తెలిపారు. బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకొని లక్ష్యాలు నిర్ధారించుకోవడం, కిషోర్ వికాసం శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 11 నుండి 18 ఏళ్ల వయసు ఉన్న బాలికలకు ఆరోగ్యం, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు



మాట్లాడుతున్న రేపల్లె సిడిపిఒ ఎం సుచిత్ర

తెలిపారు. కార్యక్రమంలో ఆర్ సాయి, ప్రియదర్శిని, మహిళ సంరక్ష కార్యదర్శి సిహెచ్ నాగేంద్రం, ఎఎన్ఎం, ఆషా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేమూరు : బాల్యవివాహాలు చట్టారీత్యా నేరమని, కిచోర బాలికలు అవగాహన కలిగి ఉండాలని కొల్లూరు సూపర్వైజర్ విజయలక్ష్మి సూచించారు. కిషోర్ వికాసంలో భాగంగా శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వేసవి శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యుక్త వయస్సులో ఉన్న బాలికలు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు.



మహిళకు బియ్యం పంపిణి చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - కర్లపాలెం

అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరానగర్లో ఒక నిరు పేద మహిళలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి (ఆర్మీ రిటైర్డ్), షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాష, షేక్ సుభాని, షేక్ ఈసా పాల్గొన్నారు.



కొండమూరులోని అంకమ్మ తల్లి దేవాలయం

నేడు అంకమ్మ తల్లి కొలుపులు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని కొండమూరు గ్రామంలో కుంచాల వారి అంకమ్మ, రేణుకమ్మ తల్లి దేవస్థానం కొలుపులు శనివారం జరుగునున్నాయి. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామంలో ప్రతి మూడేళ్లకు ఒకసారి అంకమ్మ, రేణుకమ్మ తల్లి కొలుపులు క్రమం తప్పకుండా జరుపుతున్నారు. అందుకు సంబంధించి అమ్మవారిని సముద్ర స్నానానికి శుక్రవారం తీసుకువెళ్లి, తీసుకువచ్చారు. ఈనెల 10న శనివారం రాత్రి 9 గంటల నుండి కొలుపులు ప్రారంభించనున్నారు. కొలుపుల్లో తెలంగాణకు చెందిన పోతురాజుల సంబరం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అత్యంత వైభవంగా, ప్రతిష్టాత్మకంగా కొలుపులు నిర్వహిస్తున్నట్లు గ్రామానికి చెందిన కుంచాల వెంకటరావు తెలిపారు.

నగరంలో రోడ్లు అస్తవ్యస్తం

- రోడ్డు లేని రాజీవ్ నగర్
- నిధులు కేటాయించినా ఫలితం సున్నా..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నగరంలో పలురోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కొత్తగా ఏర్పడుతున్న ప్రాంతాల్లో రోడ్లు ఇతర మౌలిక వసరులు కల్పించడంలో కార్పొరేషన్ అధికారులు ఉదాశీనంగా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొత్తగా ఏర్పడే కాలనీలు, నివాస ప్రాంతాల్లో వసరులు సమకూర్చవలసిన బాధ్యత కార్పొరేషన్‌దే. నగరంలో రాజీవ్ నగర్ ప్రాంతంలో రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు నిధులు కేటాయించి, వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించినా, ఆచరణకు నోచుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

రోడ్డు సదుపాయం లేని రాజీవ్ నగర్..

ఒంగోలు నగరంలో గద్దలగుంటపాలెం వెనుక ప్రాంతంలో గత 10 ఏళ్లుగా కొత్త కాలనీ (రాజీవ్ నగర్) రూపు దిద్దుకుంటోంది.. అక్కడ కొత్త, కొత్త భవనాలు, అపార్ట్‌మెంట్లు శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే నేరుగా కొత్త కాలనీకి రహదారి లేకపోవడంవల్ల ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు పలు ఇక్కట్లు ఎదుర్కొంటు న్నారు. నివాసితులు రాజీవ్ నగరంలోకి రావడానికి దవి.ఐ.పి రోడ్డు నుంచి వెళ్లాలి. అయితే అక్కడ 40 అడుగుల రోడ్డు సిమెంట్ రోడ్డు వేసి ఉన్నారు. దానికి అనుబంధంగా మరో ఐదు అడ్డ రోడ్లు రెండు వైపులా ఉన్నాయి. నాలుగో అడ్డ రోడ్డు ఎడమ వైపు చివరికి వచ్చిన తరువాత 40 అడుగుల రోడ్డు ఉంది. ఈ రోడ్డు డైరెక్ట్‌గా సమ్మర్ స్టోరేజ్ చెరువు రోడ్డు వరకు లేకపోవడం, మధ్యలో ఒక ప్లాట్‌కు చెందిన వారు అడ్డుగోడ నిర్మించడం వలన నేరుగా ఆ రోడ్డులోకి వెళ్ల లేకపోతున్నారు. అది ఒక సమస్య కాగా రెండో వైపు గద్దలగుంట గాంధీ బొమ్మ రోడ్డు వైపు వాహనాలు వెళ్లడానికి సరయిన రోడ్డు లేకపోవడం మరో సమస్యగా ఉంది. గతంలో నగరంలో పేరున్న నిర్మాణ సంస్థ అపార్టుమెంట్లు నాలుగు ఎకరాల్లో నిర్మాణం చేయడానికి



అస్తవ్యస్తంగా ఉన్న రాజీవ్‌నగర్ రోడ్డు

సన్నాహాలు చేసే సందర్భంగా 40 అడుగుల మట్టి రోడ్డును నిర్మించారు. సంవత్సరం క్రితం నేరుగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు వెళ్లడానికి రోడ్డు వేసే ప్రయత్నం చేశారు. కాగా స్థానికులు ఈ రోడ్డు సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి పరచి, రెండు వైపుల కాల్వల నిర్మాణం చేపట్టాలని, మున్సిపల్ అధికారులను కోరారు, సమస్యను స్థానికులు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ దృష్టికి తేగా రూ.1.50 కోట్లు జనరల్ ఫండ్స్ కేటాయించారు. కాగా స్పెషల్ ఫండ్స్ కింద ఈ నాలుగో అడ్డరోడ్డు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్‌కు ఎంఎల్ఏ సూచన చేశారు. దీనికోసం మున్సిపాలిటీ డివిజనల్ ఇంజినీరు ఇన్‌స్పెక్షన్ చేయడం, కొలతలు తీసుకోవడం ఎంత మేరకు నిధులు అవసరం అనే విషయాలు ఎంఎల్ఏకు వివరించడం, దానికి వెంటనే పనులు చేపట్టాలని ఎమ్మెల్యే జనార్ధన్ ఆదేశాలు ఇవ్వడం వరకు బాగానే జరిగాయి. నిధులు కేటాయించి ఇప్పటికి ఐదు మాసాలు గడచినప్పటికీ ఒక్క అడుగు కూడా ముందుకు పోలేదు.

రాబోయేది వర్షాకాలం..

రాబోయేది వర్షాకాలం కనుక సిమెంట్ రోడ్డు నిర్మాణం, సైడ్ కాలువల పనులు ఈలోగా పూర్తి కాకుంటే ఇబ్బందులు ఎదుర్కోవలిసి ఉంటుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే నేరుగా బైపాస్, ప్రకాశం భవనం, రిమ్స్‌కు వెళ్లడానికి వెసులుబాటుగా ఉంటుంది. కావున వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. నగరం విస్తరణ జరగాలన్నా, కొత్త ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నా మౌలిక సదుపా యాలు ఏర్పాటు చేయాలి. ఇది కార్పొరేషన్ పాలకవర్గం చేపట్టవలసిన మొదటి చర్య. ఈ సమస్యపై కార్పొరేషన్ కమిషనర్ ఆ ప్రాంతాన్ని సందర్శించి రోడ్డు నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నగరంలో తక్షణమే రోడ్లు నిర్మించాలి

కొల్లా మధు, ఒంగోలు సిటిజన్ అధ్యక్షుడు

రాజీవ్‌నగర్ (కొత్త)తో పాటు అన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టాలి. రెండు వైపుల సైడ్ కాల్వల నిర్మాణంతో పాటు రెండు వైపులా ఫుట్ పాత్ లు ఏర్పాటు చేయాలి. రెండు వైపులా డిజిటల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. రెండు వైపులా డైరెక్ట్ రోడ్స్ లింక్ ఏర్పాటు చెయ్యాలి. మెయిన్ రోడ్లు, 60 అడుగుల రోడ్లు కూడా చాలా చోట్ల ధ్వంసం అయింది. తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. వీధుల్లో ఇండ్లకు నంబర్లు, వీధులకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి.



కాలువను పరిశీలిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

సాగర్ కాలువ బ్రిడ్జి విస్తరణకు కృషి చేయాలి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలో సాగర్ కాలువపై ఉన్న సింగిల్ బ్రిడ్జిని డబుల్ బ్రిడ్జిగా అభివృద్ధి చేయాలని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఎరిక్షన్‌బాబు చేసిన ప్రతిపాదన నేపథ్యంలో రాష్ట్ర రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి విస్తరణను అత్యవసరంగా పరిగణిస్తూ అవసరమైన సాంకేతిక పరిశీలనలు పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వాహన తనిఖీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

భారత్, పాక్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తయమ్యారు. ఉన్నత అధికారులు ఆదేశాలను మేరకు శుక్రవారం సాయంత్రం మార్కాపురం డిఎస్పీ డాక్టర్ యు నాగరాజు నేతృత్వంలో పోలీసులు మార్కాపురం పట్టణానికి సమీపంలోని జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారమివ్వా లని మార్కాపురం సిఐ పి సుబ్బారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ వాహనాల తనిఖీల్లో సిఐ సుబ్బారావు వెంట, పట్టణ ఎస్ఐలు సైదుబాబు, డాక్టర్ రాజ మోహన్‌రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

జిల్లాలోని 51 దేవస్థానాల ధర్మకర్తల పాలక మండలి నియామకం కోసం దేవదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో భాగంగా గిద్దలూరు పట్టణం పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల పాలక మండలి నియామక నోటిఫికేషన్ నోటీసు పత్రాన్ని దేవదాయ శాఖ గిద్దలూరు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు గిద్దలూరు తహశీల్దారు కార్యాలయం, గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయం, శ్రీ పాతాళనాగేశ్వస్వామి దేవస్థానం నోటీసు బోర్డుల్లో పొందుపరిచారు.

ఎన్నికలు విధుల ప్రక్రియపై సమీక్ష

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం శివరాంరెడ్డి అధ్యక్షతన ఎన్నికలు ఓట్లు చేర్పులు మార్పులు ఎలక్షన్ బూత్‌లు తదితర అంశాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎలక్టోరల్ ఆఫీసర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు సూచనలు తీసుకొని తిరిగి మరలా తర్వాత వచ్చే నెల నాటికి పరిష్కరించి, ఫిర్యాదుదారులు ఇచ్చిన సమస్యను పరిష్కారం చేయాలని ఆయన అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారులకు సూచించారు.

డివైడర్‌ను ఢీకొన్న బస్సు

ప్రజాశక్తి-మార్కాపురం

తెలంగాణ ఆర్‌టిసి బస్సు మార్కాపురం పట్టణంలోని కాలేజీ రోడ్డులో గల ఆర్‌టిసి డిపో వద్దగల డివైడర్‌ను ఢీకొంది. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. డివైడర్‌ను బలంగా ఢీకొనడంతో బస్సు ముందు భాగం దెబ్బతింది. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌కు 80 అర్జీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు వివిధ వర్గాల ప్రజల నుంచి 80 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సమస్యలకు సంబంధించి విచ్చేసిన ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వారి నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండలాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్‌కు విచ్చేశారు.

రజక కార్పొరేషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-గిద్దలూరు: రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని మడియాలేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు రజక సంఘం నాయకులు దేవస్థాన ఆవరణలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ సావిత్రి మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గిద్దలూరు: గిద్దలూరు శాఖ గ్రంథాలయ అభివృద్ధి నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా శివాపురం ఆంజనేయులు, అధ్యక్షులుగా బీరం రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి మధుసూదన్‌రావు, కార్యదర్శిగా ఫరూక్, ట్రెజరర్‌గా పిడతల వెంకట రామిరెడ్డి, గౌరవ సలహాదారులుగా గంజి వీరయ్య, గోటిక రవీంద్రారెడ్డి, ముప్పూరి కాశీశ్వరరావు, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్, బుసిరెడ్డి నారాయణరెడ్డిలను ఎన్నుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు తెలిపారు.

దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే చర్యలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

భారతదేశానికి వ్యతిరేకంగా, దేశ సమగ్రతను దెబ్బతీసే విధంగా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని త్రిపురాంతకం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి అస్సాన్ శుక్రవారం తెలిపారు. ఇటీవల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాకిస్తాన్‌కు అనుకూలంగా, భారతదేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. తొందరపాటు చర్యల వలన యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హెచ్చరించారు. దేశ రక్షణ భద్రతలో భాగంగా యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సర్కిల్ పరిధిలోని ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని కోరారు.

నిర్మాణాల క్రమబద్ధీకరణపై సమీక్ష

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

గిద్దలూరు పట్టణం ప్రభుత్వ భూముల్లో నిర్మితమైన కట్టడాలపై గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అక్తర్ నాయబ్ హుస్సేన్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిటి నాయబ్ హుస్సేన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జిఓ ఎంఎస్ 30 ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో అక్టోబర్ 25 లోపు నిర్మించిన నిర్మాణాలకు సంబంధించి వాటిని క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సదరు నిర్మాణాల క్రమబద్ధీకరణకు గతంలో ప్రభుత్వం ద్వారా ఇంటి నిర్మాణలకు లబ్ది పొందినవారు, అద్దె ఇంటిలో ఉంటూ 300 యూనిట్లు కరెంటు బిల్లు దాటినవారు, సదరు ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు ఉన్నవారు, వాటికి సంబంధించి కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఆధార్ కార్డులు వగైరా సమీప సచివాలయాల్లో సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శాంతాకుమారి, మండల సర్వేయర్ ఎమ్ ఆంజనేయులు, పట్టణ రెవెన్యూ అధికారులు, సచివాలయ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి-మార్కాపురం



బస్టాండు పరిశీలనలో డిపిటిఓ సత్యనారాయణ

ఆర్‌టిసి ప్రయాణికులకు బస్సుల్లో, ఆర్‌టిసి బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎపిఎస్ఆర్‌టిసి ఒంగోలు డిపిటిఓ జి సత్యనారాయణ చెప్పారు. మార్కాపురంలోని ఆర్‌టిసి బస్టాండుతో పాటు డిపోను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఆర్‌టిసి బస్టాండులో పరిస్థితిని చూశారు. పై కప్పు దెబ్బతిన్న విషయం గమనించారు. ఏమి చేయాలో డిపో మేనేజరు ఎఎన్ నరసింహులు ద్వారా తెలుసుకున్నారు. ఈ పాటికే బస్టాండు అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపారని, ఆ నిధులు రాగానే మార్కాపురం ఆర్‌టిసి బస్టాండులో అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు. ప్రజలు ఆర్‌టిసిని ఆదరించాలని, లాభాల్లోకి తీసుకురావాలని కోరారు. ఆర్‌టిసి అంటే మన ఆస్తిగా భావించాలన్నారు. డిపోలో, ఆర్‌టిసి బస్టాండులో కల్పించాల్సిన సౌకర్యాలను డిపిటిఓ సత్యనారాయణకు మార్కాపురం ఆర్‌టిసి డిపో మేనేజర్ నరసింహులు వివరించారు.

భూసారం.. అత్యవసరం

ఫలితాల ఆధారంగా పంట సాగుచేస్తే మంచి ఫలితాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

భూమి మిశ్రమ సమ్మేళనం. ఇందులో ఖనిజ లవణాలు, పోషకాలుంటాయి. ఇవే మొక్కల ఎదుగుదలకు ఆధారం. అయితే అధిక దిగుబడులు సాధించాలని రానురాను రసాయన ఎరువులు విపరీతంగా వినియోగించడంతో భూమి సారం కోల్పోతోంది. సరైన పోషక విలువలు లేకపోవడం వల్ల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పొలంలో ఆరోగ్యకరమైన పంట పండాలంటే నేల ఆరోగ్యంగా ఉండాలి. భూమిలో ప్రధాన పోషకాలైన నత్రజని, భాస్వరం, పొటాష్ పరిమాణాల్లో మార్పులను భూసార పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. సూక్ష్మపోషకాల లోపాలను తెలుసుకోవడంతో పాటు భూమిలో ఏ పోషకాలు క్షీణించి ఏమి లోపించాయనే అంశాలు భూసార పరీక్షల ద్వారా తెలుస్తాయి. సేంద్రియ కర్బనం తగ్గితే పచ్చిరొట్ట పంటలను సాగు చేసి నష్టాలను నివారించుకోవచ్చు.



మట్టి నమూనాలు సేకరిస్తున్న అధికారులు

సూక్ష్మపోషకాలే కీలకం..

పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలనే తపనతో మోతాదుకు మించి వాడుతున్న రసాయన ఎరువుల వల్ల భూమిలోని పోషకాలు నశించిపోతాయి. పొటాషియం ఎక్కువగా వాడడం వల్ల మెగ్నీషియం, జింక్, ఇనుము వంటి సూక్ష్మ పోషకాలు మొక్కలకు అందకుండాపోతాయి. జింక్ లోపం కారణంగా మొక్క ఎదుగుదల తగ్గి దిగుబడులపై ప్రభావం చూపుతుంది. సూక్ష్మ పోషకాలతో పాటు నైట్రోజన్ సేంద్రియ కర్బనాల స్థాయి చాలా కీలకం. సేంద్రియ కర్బనం లోపిస్తే భూమి తన సహజ స్వభావాన్ని కోల్పోతుంది. ఎంత ఎరువు వేసినా భూమి గ్రహించకుండా నిస్సారమైపోతుంది. భూమిలో సేంద్రియ కర్బనం 0.5 శాతం నుంచి 0.76 శాతం వరకు ఉంటే సాధారణంగా పరిగణిస్తారు. చాలాచోట్ల భూమిలో ఇది 0.1 నుంచి 0.20 శాతం వరకు ఉన్నట్లు గత పరీక్షల ద్వారా తెలుస్తోంది. పొలంలో సేకరించిన మట్టిని ప్రయోగశాలల్లో భౌతిక రసాయనిక పద్ధతుల్లో విశ్లేషించి నేల స్వభావం, లక్షణాలు, పోషక విలువల స్థాయి గుర్తిస్తారు. ఈ ఫలితాల ఆధారంగా ఏ పంటకు ఎంత మోతాదులో పోషకాలు అవసరమో తెలుస్తుంది. ప్రతి మూడేళ్లకోసారి భూసార పరీక్షలు చేయించడం మంచిదని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

మట్టి పరీక్షల లక్ష్యం ఇలా..

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 21 రైతు సేవా కేంద్రాల పరిధిలో 1,156 మట్టి పరీక్షలు, త్రిపురాంతకం మండలంలో 21 రైతు సేవా కేంద్రాల ద్వారా 1,156, పుల్లలచెరువు మండలంలో 18 రైతు సేవా కేంద్రాల పరిధిలో 1,008, పెద్దదోర్నాల మండలంలో 12 రైతు సేవా కేంద్రాల పరిధిలో 672, పెద్దారవీడు మండలంలో 14 రైతు సేవా కేంద్రాల పరిధిలో 784 మట్టి పరీక్షలు వెరసి మొత్తం 4,778 మట్టి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోగా అందులో 20 శాతం పూర్తి చేశారు. ఇంకా మిగిలిన మట్టి పరీక్షలను నిర్వహించేందుకు వ్యవసాయ సిబ్బంది ప్రక్రియను ముమ్మరం చేశారు.

మట్టి పరీక్షలతో ఉపయోగాలు..

మట్టి పరీక్షల్లో ఆమ్ల, క్షార లవణాల స్థాయి, సేంద్రియ కర్బనం, భాస్వరం, పొటాషియం ఎంత నిష్పత్తిలో ఉన్నాయో తెలుసుకొని సాగు చేసిన పంటకు వయసు, కాలాన్ని అనుసరించి ఎరువులను సమపాళ్లలో అందించవచ్చు. ఆమ్ల గుణం ఉన్న నేలకు సున్నం, క్షార గుణం ఉన్న నేలలను జిప్సంతో బాగు చేసుకోవచ్చు. నేలలో సహజంగా ఉన్న పోషకాల స్థాయిని తెలుసుకుని సాగు చేసే పంటలకు ఎరువుల మోతాదును నిర్ణయించుకోవచ్చు. నేల పోషక సామర్థ్యాన్ని తెలుసుకుని ఏ నేలలో ఏ పంట వేస్తే మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. సాగు చేసిన పంటకు నేలతో తగు నిష్పత్తిలో పోషకాలు లేనప్పుడు భూసార పరీక్ష ద్వారా తగ్గిన పోషకాలను అందించి దిగుబడులు పెంచుకోవచ్చు. వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరగాలంటే రైతులు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి.

పంట దిగుబడులు పెరిగాయి

రామావత్ బాలు నాయక్,

రైతు, మెట్టబోడుతండా



మట్టి పరీక్షల ద్వారా భూమిలో సారాన్ని తెలుసుకొని తద్వారా ప్రతియేటా ఒకే పంటను వేయకుండా పంటలను మారుస్తూ సాగు చేస్తున్నాను. దీంతో పంటల దిగుబడి పెరిగింది. కొంతమేరకు తెగుళ్ల బెడద కూడా తగ్గిపోయింది. దీనంతటికి కారణం మట్టి పరీక్షలు చేయించుకోవడమే.



మట్టి పరీక్షలు ఎంతో మేలు

నీరజ, ఏడీఏ,

యర్రగొండపాలెం

పది రోజులుగా పొలాల్లో మట్టి నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నాం. భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేస్తే రైతులకు అధిక దిగుబడులు వస్తాయి. ఈ సంవత్సరం కూడా రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నాం. రసాయన ఎరువులు అధికంగా వాడడం వల్ల భూమిలో సారం తగ్గి పంట దిగుబడి తగ్గిపోతుంది.



వైద్యశాలలో డిసిహెచ్ డాక్టర్ శ్రీనివాసనాయక్, వైద్య సిబ్బంది

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఏరియా వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన డిసిహెచ్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో వైద్య సేవల నాణ్యతపై ప్రభుత్వ దృష్టి మరింత కేంద్రీకృతమవుతున్న తరుణంలో యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో జిల్లా డిసిహెచ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైద్యశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయా వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. రోగుల ఫీడ్ బ్యాక్‌ను పరిశీలనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఆయన రికార్డులు, రోగుల నమోదు పద్ధతులు, ఫార్మసీ నిర్వహణ, డ్యూటీ షెడ్యూళ్లు తదితర అంశాలను లోతుగా తనిఖీ చేశారు. అనంతరం వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ అన్ని రకాల కేసులకు సమర్థవంతమైన చికిత్సలు అందించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వచ్చే డీహైడ్రేషన్, గ్యాస్ట్రో, వైరల్ ఫీవర్, హీట్ స్ట్రోక్ లాంటి ప్రబలే వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాటి నిర్వహణకు కావలసిన మందులు, పరికరాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాలకు అవసరమైన సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన వనరులను తక్షణమే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా సేవలను ప్రశంసిస్తూ ఆయన నాయకత్వంలో వైద్యులు సమన్వయంతో పని చేస్తూ ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సంరక్షణకు పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. సేవా ప్రమాణాల పర్యవేక్షణతో కూడిన తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట కంగారు మదర్ కేర్ సొసైటీ ప్రతినిధి శ్రావ్య, చీమకుర్తి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



గ్రాడుయేషన్ డే నిర్వహిస్తున్న దృశ్యం

'అంగన్‌వాడీ'ల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవం

ప్రజాశక్తి-పుల్లలచెరువు: మండల కేంద్రమైన పుల్లలచెరువు అంగన్‌వాడీ కేంద్రాల్లో పాఠశాల సంసిద్ధత ఉత్సవాన్ని శుక్రవారం తహశిల్దార్ కె వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర వైజర్ నర్రా శివలక్ష్మి, విఆర్వో వసుంధర దేవి, జిల్లా ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊరంతా ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులు, గ్రామస్తులందరికీ ఆహ్వాన పత్రికల ద్వారా కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు. పాఠశాల సంసిద్ధ ఉత్సవంలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన పిల్లలు తమ తల్లిదండ్రుల సమక్షంలో రిజిస్ట్రేషన్ స్టాల్ వద్ద నమోదు అయ్యారు. అనంతరం సమగ్ర అభివృద్ధి స్టాల్ వద్ద వారి అభ్యసన నైపుణ్యాలను పరిశీలించి కౌన్సెలింగ్ స్టాల్ ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లల బలాలు, మెరుగుపరచవలసిన అంశాలపై సవివరంగా వివరణ ఇచ్చారు. జిల్లా ఐటీసీ ప్రథమ్ కోఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ పిల్లలు జూన్ 12న ప్రథమ తరగతిలో చేరేలోపు ఎటువంటి అభ్యాసంపై దృష్టి పెట్టాలి అన్న విషయంపై తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన చిన్నారులందరికీ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారిని సర్టిఫికెట్లతో సత్కరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధిని ప్రత్యక్షంగా గమనించి హర్షం వ్యక్తం చేశారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం, బసువపల్లె గ్రామంలో ఎనుముల వెంకట కేశవరెడ్డి కుమారుడు ఇంద్రారెడ్డి, నవప్రియ వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గోడి ఓబులరెడ్డి నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



తహశీల్దారు మంజునాథరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

తహశీల్దారుకు సన్మానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన డి మంజునాథరెడ్డిని శుక్రవారం వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా నిజమైన లబ్ధిదారులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఫిలిఫ్, నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, జబివుల్లా, సుబ్బారెడ్డి, సంగా ప్రసాద్, కొర్రపోలు జయరావు, పల్లె జాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ముత్తుముల కృష్ణకిషోర్‌రెడ్డి

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు పట్టణం, చెక్ పోస్ట్ సమీపంలో మాజీ సైనికుడు దాసరి గుర్రప్ప కుమారుడు గురుప్రసాద్ నాయుడు, యర్రనాగుల ఓబులేసు వారి కుమార్తె వైష్ణవిల వివాహ మహోత్సవంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసిన బీసీ నాయకులు

బీసీ భవన్ నిర్మాణానికి..

స్థలం కోసం రెవెన్యూ మంత్రికి వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను యర్రగొండపాలెం నియోజకవర్గ బీసీ సంఘం ప్రతినిధులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో బీసీ సంఘం కార్యాలయ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. వినతిని పరిశీలించిన మంత్రి సత్యప్రసాద్ ఈ విషయం పట్ల సానుకూలంగా స్పందించారు. బీసీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ వీలైనంత తొందరగా స్థలం కేటాయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంబంధిత రెవెన్యూ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బట్టపోతుల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, బీసీ నాయకులు గోపి దేశిరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

సరైన ధ్రువపత్రాలు లేని 17 వాహనాలు సీజ్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చట్టవ్యతిరేక, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఇచ్చిన మార్గనిర్దేశాలను అనుసరించి ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లావ్యాప్తంగా విస్తత తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో సరిహద్దు ప్రాంతాలతో పాటు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహించారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో అనుమానితులను విచారించి వారి సామాగ్రిని తనిఖీ చేశారు. హెూటల్లు, లాడ్జిలు, రిసార్ట్సలలో బస చేసిన వారి వివరాలను సేకరించి అనుమానాస్పదంగా వున్న వారి గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 39 ప్రదేశాలలో 2,840 వాహనాలను పోలీసులు తనిఖీ చేశారన్నారు. వీటిలో సరైన ధ్రువపత్రాలు లేని 17 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. మరో 150 వాహనాలకు జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 13 రైల్వే స్టేషన్‌లలో తనిఖీ చేసి అనుమానితులను విచారించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గానీ, సంఘ విద్రోహ చర్యలకు గానీ పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంబేద్కర్ జీవిత చరిత్రను

మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్


అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి-మద్దిపాడు

అంబేద్కర్ జీవిత చరిత్రను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన మద్దిపాడు లోని శ్రీ నటరాజ కళా కేంద్రం ఆవరణలో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటకం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ముందుగా గ్రామంలోనీ అంబేద్కర్ విగ్రహానికి, అదేవిధంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. అభ్యుదయ గేయాలు అలరించాయి. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి సహకారంతో సంఘం శరణం గచ్చామి అనే కళారూపం ద్వారా ప్రదర్శించిన డాక్టర్ బాబాసాహెబ్ జీవిత చరిత్ర చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ సిహెచ్ సుధీర్‌బాబు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం, రాష్ట్ర కమిటీ సభ్యులు రాఘవులు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎమ్మెల్వీ ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి,


నాటకంలోని ఓ సన్నివేశం

వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ మండల కార్యదర్శి కాకుమాను సుబ్బారావు, కెవిపిఎస్ నాయకులు శ్రీను, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు యలమంద మాస్టారు, రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు, పాస్టర్ల సంఘం అధ్యక్షులు జోషి, యడ్లపాటి హనుమంతరావు, పలు గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

'ఉదయ్‌కృష్ణారెడ్డి'కి పౌర సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

అందరూ సమిష్టికృషితోనే తాను ఈ గ్రామం నుంచి ఈ స్థాయికి వచ్చానని ఆల్ ఇండియా సివిల్స్‌లో 350వ ర్యాంకు సాధించిన శింగరాయకొండ మండలం, ఊళ్లపాలెం గ్రామానికి చెందిన మూలగాని ఉదయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి శింగరాయకొండ మండలం, ఊళ్లపాలెంలో ఐపీఎస్ సాధించిన ఉదయ్ కృష్ణారెడ్డికి గ్రామస్తుల ఆధ్వర్యంలో పౌర సన్మానం నిర్వహించారు. ఉదయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ తాను చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు అనుభవించానన్నారు. నాకు ఆరోగ్యం బాగా లేకపోతే డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి వైద్యం చేశారని, అప్పుడు వైద్యం అందకపోతే తాను చనిపోయి ఉండేవాడినని చెప్పారు. తల్లిదండ్రులు కోల్పోయిన తాను నానమ్మ లేకపోతే స్కూల్‌కి వెళ్ళే వాడిని కాదన్నారు. ఊళ్లపాలెం హైస్కూల్లో ఉపాధ్యాయులు తనకు సహకారం అందించకపోతే ఈ స్థాయిలో ఉండేవాడిని కాదని వివరించారు. తన తండ్రి స్నేహితుడు బిల్లా కోటేశ్వరరావు లేకపోతే జవహర్ భారతిలో అడుగుపెట్టే వాడిని కాదన్నారు. అక్కడ తన స్నేహితుల సహకారంతో కానిస్టేబుల్‌గా వచ్చానన్నారు.



ఉదయ్‌కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఇవన్నీ జరగడానికి అందరి సమిష్టి కషి, సహకారం కారణమన్నారు. పదోతరగతిలో మార్కులు తక్కువ వచ్చినప్పటికీ ఆ తర్వాత చదువులో ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్లానని చెప్పారు. అక్కడ ముందుగా ఉదయ్‌కృష్ణారెడ్డి తన గురువులకు సన్మానం చేసి.. ఆ తర్వాత డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డిని సన్మానించారు. సర్పంచ్ పాకనాటి అనసూయమ్మ, పాకనాటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఐపీఎస్ సాధించిన ఉదయ్ కష్ణారెడ్డికి పౌర సన్మానం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, పులగుర నారాయణ, ఉపసర్పంచి కాళహస్తి వెంకారెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో నిర్వహించిన ఈ పౌర సన్మానానికి గ్రామస్తులు భారీగా హాజరయ్యారు.

యంత్రాంగం సమిష్టి కృషి వల్లే అవార్డు

బాపట్ల కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదు ద్వారా తనకు వచ్చిన అవార్డు, బంగారు పతకం.. తన ఒక్కడి కషి వల్లే రాలేదని, జిల్లా యంత్రాంగం సమిష్టిగా పనిచేయడం ద్వారా బాపట్ల జిల్లాకు దక్కిన గౌరవం అని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగా రెడ్‌క్రాస్ అవార్డు, బంగారు పతకం అందుకున్న సందర్భంగా పలువురు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్‌ను కలసి పూలబొకేలు, శాలువాలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తనకు వచ్చిన అవార్డుని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, రెడ్ క్రాస్ సంస్థకు అంకితం చేస్తున్నానన్నారు. ఏపీ గవర్నర్ చేతుల మీదుగా అవార్డు, బంగారు పతకం అందుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధితో పాటు, కృష్ణానది వరద విపత్తు సమయంలో, ముఖ్యమైన పలు సందర్భాల్లో జిల్లా యంత్రాంగం యావత్తూ తమ పూర్తి సహాయసహకారాలు అందిస్తున్న కారణంగానే సమర్ధవంతమైన సేవలు జిల్లా ప్రజలకు చేరవేయగలుగుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సేవలను మరింత విస్తతం చెయ్యగలిగామన్నారు. డిఆర్వో గంగాధర్‌గౌడ్, డిఎస్‌వో ఇబి విలియమ్స్, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఇ ఆంజనేయులు, జిల్లా పంచాయతీ అధి కారి ప్రభాకర్, జిల్లా రవాణాశాఖ అధికారి పరం ధామరెడ్డి, ఆర్‌డివోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ కలెక్టర్‌ని అభినందించారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిఎస్‌వో విలియమ్స్

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ వసతి గహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులకు అవార్డులు, జ్ఞాపికలను స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం అందజేశారు. తొమ్మిది వసతి గృహాలు, పాఠశాలల్లోని 19 మంది విద్యార్థినీ, విద్యార్థులు 500 నుండి 589 మార్కుల వరకు సాధించడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శివలీల, సహాయ బీసీ సంక్షేమ అధికారులు రాజేష్ దాసు, అరుణమ్మ, శారద రాణి పాల్గొన్నారు.

సూర్యలంక బీచ్‌లో ఆకట్టుకున్న మాక్ డ్రిల్

ప్రజాశక్తి-బాపట్ల

సముద్రతీరంలో తీర ప్రాంతాల్లో ప్రకతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకునే విధంగా అవగాహన కల్పించేందుకు సూర్యలంక బీచ్‌లో మాకు డ్రిల్ నిర్వహించినట్లు బాపట్ల ఆర్డిఓ గ్లోరియా తెలిపారు. శుక్రవారం సూర్యలంక బీచ్ లో నిర్వహించిన మాక్ డ్రిల్‌పై ఆమె మాట్లాడారు. అనుకోని విధంగా తుఫాన్, సునామి, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉండి ఆ విపత్తుల నుండి ప్రజలను ఏ విధంగా రక్షణ పొందాలో తెలియజేయడానికి ఈ మాక్ డ్రిల్ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. మాక్ డ్రిల్ తిలకించేందుకు విచ్చేసిన సూర్యలంక ప్రాంత మత్స్యకార కుటుంబాల ప్రజలకు బాపట్ల తహసీల్దార్ సలీమాతో కలిసి ఆమె అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి మాధవ నాయుడు, జిల్లా రవాణా అధికారి పరంధామరెడ్డి, జిల్లా వైద్యాధికారి విజయమ్మ, బాపట్ల తహసీల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, మేరైన్ సీఐ లక్ష్మ రెడ్డి, ఎస్సై శ్రీనివాసరావు, ఏఎస్సై అమరేశ్వరరావు, బాపట్ల అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వరరావు, మునాఫ్,బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాస రావు, వైద్యాధికారులు త్రివేణి, లోకేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పద్ధతులలో సాక్ష్యాధారాలు సేకరించాలి

ఎస్పీ తుషార్ డూడి


ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శాస్త్రీయ పద్ధతులలో భౌతిక సాక్షాధారాలు సేకరణలో నైపుణ్యం పెంపొందించుకోవాలని ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశం హాలులో నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై కేసు దర్యాప్తులో భౌతిక ఆధారాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ వర్క్‌షాపులో ఫోరెన్సిక్ నిపుణులు తెలియజేసిన మెళుకువలను కేసుల దర్యాప్తులో వినియోగించి, న్యాయ స్థానాల్లో నిందితులు శిక్షింపబడే విధంగా కేసులను దర్యాప్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పీ లు రామాంజనేయులు, మోయిన్, శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, ఏఆర్ డీఎస్పీ విజయసారధి, మంగళగిరి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిపుణులు, జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, సంబంధిత కోర్టు పిపి, ఎపిపి లు, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

పి-4 అమలుపై

మార్గదర్శకులకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బంగారు కుటుంబాలను పేదరికం నుండి బయటకు తెచ్చేలా మార్గదర్శకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4 అమలు, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం అమలు తీరుపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశం మందిరంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. నిరుపేదలను అభివద్ధిలోకి తీసుకురావడానికి మార్గదర్శకులను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో పేద కుటుంబాలు అభివద్ధి చెందటమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పి4లో మార్గదర్శకులను రిజిస్ట్రేషన్ చేసే విధానం గురించి ముఖ్య ప్రణాళిక అధికారి పిపిటి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లో యువతకు నైపుణ్య అభివద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శకులకు ఆ కుటుంబాలకు ఎలా సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారులు దత్తత తీసుకోవాలని పేర్కొనాన్రు. అధికారులు ఈ బంగారు కుటుంబాలకు గవర్నమెంట్ కల్పించే సదుపాయాల గురించి వివరించి ఆ సదుపాయాలు వారు అందుకునే విధంగా సహకరించాలన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

'సూర్య ఘర్' లక్ష్యాలను పూర్తి చేయాలి

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద సోలార్ సిస్టం ఏర్పాటు పై ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఇ పిపిటి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఈ పథకం కింద 70 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించడమైందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1,126 గహాలకు సోలార్ సిస్టంలను ఏర్పాటు చేయడమైందన్నారు. సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, , ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ఆంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.